KS R02B154C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
జనవరి 29, 2017

స్నేహ

ENTERED

# అదృశ్య వ్యాపారి

ఆన్‌లైన్‌లోకే అన్నీ

# అక్కడి వెలుగులు

యామీ జాక్సన్

జాక్వెలిన్ ఫెర్నాండెజ్

బాలీవుడ్ అగ్ర తారలుగా సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న నటుల్లో చాలామంది పుట్టి పెరిగింది మాత్రం విదేశాల్లోనే. 'బూమ్' చిత్రం ద్వారా సినీ కెరీర్‌ని ప్రారంభించిన బాలీవుడ్ బార్బీడాల్ కత్రినా పుట్టి పెరిగింది హాంకాంగ్‌లోనే. తండ్రి కాశ్మీరీ అయినా తల్లి బ్రిటిష్ కావడంతో తన టీనేజ్ వరకు హవాయి, లండన్ నగరాల్లోనే పెరిగింది కత్రీనా. భారతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రకాష్ పదుకోన్ కూతురు దీపిక. బాలీవుడ్ అగ్రనటిగా ఆరితేరిన దీపిక దేశీయ నటే అయినా జన్మించింది మాత్రం కోపెన్‌హ్యాగెన్‌లో. 'రాక్‌స్టార్' ద్వారా బాలీవుడ్‌కి పరిచయమై నటిగా మంచి పేరు తెచ్చుకుంది నర్గీస్ ఫక్రీ, చెక్ రిపబ్లిక్. పాకిస్తానీ తల్లిదండ్రుల గారాల పట్టి నర్గీస్ పుట్టింది మాత్రం న్యూయార్క్‌లో. కిక్, మర్డర్-2, హౌస్‌ఫుల్-2 చిత్రాల ద్వారా బాలీవుడ్ చిత్ర సీమలో సక్సెస్ రేట్‌ని పెంచుకుంటోంది సిలోన్ అమ్మాయి జాక్వెలిన్ ఫెర్నాండెజ్. 'ఏ దివాని హై జవాని'లో తనదైన నటనతో ప్రేక్షకులని ఆకట్టుకుంది ఇవలిన్ శర్మ. పేరులో సగం భారతీయతను చాటుకున్న ఇవలిన్ జెర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్‌లో పుట్టింది. ఫెమిన మిస్ ఇండియా-2007 టైటిల్‌ని దక్కించుకున్న సారాహ్ జేన్ దియాస్ ఒమన్ అమ్మాయి. అమీర్ మేనల్లుడే అయినా ఇమ్రాన్ ఖాన్ పుట్టింది అమెరికాలోని విస్కాన్సిన్‌లో. బాలీవుడ్‌లో 'ఏక్ థా దీవానా' ద్వారా పరిచయమైన బ్రిటిష్ మోడల్ యామి జాక్సన్ తెలుగు, తమిళ, కన్నడ చిత్రసీమల్లోను దూసుకెళుతోంది. ఇప్పుడు దక్షిణాదికి పరిచయమైన అను ఇమ్మాన్యుల్ కూడా అమెరికా అమ్మాయే.

★

నర్గిస్ ఫక్రీ

అను ఇమ్మాన్యుల్

ఇమ్రాన్ ఖాన్

ENTERED
KSR02B154

**బల్లెక్కేందుకు సిద్ధంగా ఉన్న ట్రక్కు డ్రైవర్ల మధ్యన నిలుచుంది ఓ పాకిస్తాన్ మహిళ. 'అమ్మీ.. అమ్మీ' అంటూ అందరూ ఆమెను ఆప్యాయంగా పలకరించారు. ఆమె ఇటుకల లోడును తీసుకెళ్లేందుకు ట్రక్కును అద్దెకు అడిగేందుకు అక్కడకు రాలేదు. మిగతా డ్రైవర్లలానే తానూ బండిని ట్రిప్ వేసేందుకు వచ్చింది. ఆమె పేరు షామిర్ అక్తర్. యాభై మూడేళ్లు. పాకిస్తానీ తొలి మహిళా ట్రక్కు డ్రైవర్. అర్ధరాత్రుళ్లు కూడా ట్రిప్పులేసే ఆ వృత్తిలో తొలిసారి మహిళను చూడటం పాకిస్తానీలకు చాలా కొత్త. పురుషాధిక్యులకు, మత ఛాందసులకు చాలా చాలా మంట. ఆకలి మంటలు కడుపును కాల్చేస్తుంటే డ్రైవింగ్ వీల్ పట్టుకున్న షామిర్‌ది ఓ విజేత కథ.**




# గాడీవాలీ అమ్మీ

పాకిస్తాన్‌లోని రావల్పిండికి చెందిన షామిర్ అక్తర్‌కు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. భర్త చనిపోవడంతో కుటుంబ భారం తన భుజాలపై పడింది. సంపాదించేవయస్సు రాని కొడుకులు, పెండ్లీడుకొచ్చిన కూతుళ్ళు. పాకిస్తానీ సంప్రదాయం ప్రకారం వితంతు మహిళలు ఇతరులపై ఆధారపడి జీవించాలి. అక్తర్‌కు మాత్రం తన పిల్లలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వాలనుంది కానీ ఎలా? ఒకప్పుడు సరదాగా కార్ డ్రైవింగ్ నేర్చుకుంది. ఆ నాలుగు చక్రాల మీద పట్టే తన జీవితాన్ని గాడిన పెడుతుందని అర్థమైంది. అంతే డ్రైవింగ్ వీల్‌ను పట్టింది. అయితే క్యాబ్ అనే మాట తన ప్రాంతంలో ఇంకా కొత్త. మహిళ ట్యాక్సీలను నడపడమంటే అక్కడ కొంచెం కష్టమే. పాకిస్తాన్ ఫెడరల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం 2013 నాటికి పాకిస్తానీ మహిళలు 24.4 శాతం మాత్రమే బయట పనిచేస్తున్నారు. ఈ లెక్కలన్నీ పక్కనబెడితే అసలు వాటి ద్వారా వచ్చే డబ్బులు ఇంటి కష్టాల లెక్కలకి సరిపోతాయా! మరేం చేయాలి. అంత కన్నా ఓ రెండు చక్రాలపై ఎక్కువ ఎక్కాలి. ముందు భారీ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి. ఈ మాటే అందరు అలాగే నిలబడి ఆలోచనలో పడిపోయేలా చేసింది. ఏంటీ ఓ అమ్మాయి ట్రక్కులు, ట్రాక్టర్‌లు తోలుతుందా అని నవ్వినవాళ్లు, బుర్ర గోక్కున్నవాళ్ల ఇంటి కష్టాలకు పిచ్చి పట్టిందేమో అని అనుమానపడినోళ్లు చాలామందే ఉన్నారు. ఈలోగా ప్రభుత్వమే భారీ వాహనాల డ్రైవింగ్‌కు ప్రత్యేక శిక్షణ తరగతులు పెడుతోందని తెలిసింది. వెంటనే హాజరైపోయింది. మొదట్లో చెప్పినట్టు అప్పుడు కూడా మగవాళ్ల మధ్యలో ఒక్కర్తే దరఖాస్తు పట్టుకుని నిలుచుంది. ఎందుకొచ్చిందో ఆ బృందంలో చాలామందికి తెలీదు. తీరా శిక్షణ మొదలయ్యాకగానీ అర్థమైంది ఆమె కూడా తమలానే ట్రక్కు డ్రైవర్ కాబోతోందని. కేవలం 8 నెలల్లో టర్నింగ్‌లన్నీ తిప్పేసింది. లైసెన్సు తెచ్చేసుకుంది. ట్రక్కులు, ట్రాక్టర్లు నడపడానికి ప్రభుత్వం లైసెన్స్ జారీ చేసిన పాకిస్తాన్ మొదటి మహిళగా రికార్డుకెక్కింది. అక్తర్ కేవలం వాహనాన్ని నడపడమే కాదు, చిన్న చిన్న రిపేర్లు కూడా సొంతంగానే చేసేయగలదు. భారీ వాహనాలను నడపడంలో మంచి నైపుణ్యం సాధించి సన్నని, ఇరుకైన ఘాట్లు, దారుల్లో భద్రంగా లోడ్‌ను గమ్యానికి చేరుస్తుంది. రావల్పిండి ఫ్యాక్టరీ నుంచి ట్రిప్పుకు 7 వేల ఇటుకల లోడుతో హిమాలయ ప్రాంతంలో 200 కిలోమీటర్ల దూరం వరకు వెళ్ళేది. ఇది చాలా కఠినమైన శిక్షలా ఉండేది కానీ తప్పని పరిస్థితి.

అక్తర్ మరో మంచి లక్షణం ఆమెను మిగతా ట్రక్కు డ్రైవర్లు అక్కగా, అమ్మగా చూసుకునేలా చేసింది. అందరితో కలివిడిగా ఉంటూ వారి బాధలు, సమస్యలు చర్చిస్తూ ఆప్యాయంగా ఉండేది. తాను చేయగలిగిన సాయం చేసేది. వారి గుండె బరువు దించేది. పెద్దరికంగా, చనువుగా మందలించేది. పద్ధతిగా ఉంటూ తోటి సహచరులతో కలిసిపోవడంతో వారి మధ్య తల్లి బిడ్డల సంబంధం ఏర్పడింది. అందుకే అక్తర్ కాస్తా అమ్మీ జాన్ అనే పేరొచ్చింది. మెదట్లో

ప్రమాదకర దారుల్లో వెళ్తున్న అమ్మ మళ్లీ వస్తుందో లేదోనన్నంత ఆందోళనపడేవారు పిల్లలు. కాళ్లకు అడ్డం పడి మరీ ఆపేవాళ్లు. కానీ ఆమె డ్రైవింగ్ మెళకువలు గురించి మిగతా వారు కథలుగా, పాఠాలుగా చెప్పుకుంటుంటే కాస్త నెమ్మదించారు. తల్లి నుంచి పోరాడే స్ఫూర్తితో పాటు తెగువను కూడా సొంతం చేసుకుంటున్నారు. ఆ మాటకొస్తే ఆమె కన్నబిడ్డలకే కాదు సాటి మహిళలకే కాదు అందరికీ ప్రేరణ శక్తే. ఆమెదో విజేత కథ. ఈ విజేత కథలో ఇంకా వివక్ష విసుర్లు... ఓటమి ఫాలోలు ఉంటున్నాయి. ఆమె ఓ చిన్న నవ్వుతో వాటిని ఓవర్‌టేక్ చేస్తోంది.

**- కుమారి**

## ఇండెక్స్


సందర్భం..................3

జీవిత పాట

స్టార్........4

స్వయంకృషితో...

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10

జపాన్ స్టార్ పుతిన్..!

ప్రత్యేకం.............. 11

తలకిందులు జీవితాలు

కవిత్వమ్..............14

నిన్ను నీవు గెలిచాక

తెలుసా...................15

ఏ నెమలి అందం

**అదృశ్య వ్యాపారి**

ఆన్‌లైన్‌లోనే అన్నీ

అట్టమీది కథ...6



నా కళ్లతో - 12

కారు సంచారులు

కథ..... ................16

పరాధీనం

సేవా ..................20

మామూల గ్రంథాలయం

రుచి.......................21

ఆలూ చీజ్ ఇన్ లాసూని మసాలా

బాల నేస్తాలు.............23

ఏరోప్లేన్ పిగ్గీ బ్యాంక్

పద వికాసం.....

....24


### పెళ్లికి ముందు తర్వాత

ఈ వారం ప్రజాశక్తి ఆదివారం స్నేహ స్టోరీ 'పెళ్లి ముందు....తర్వాత' చాలా బాగుంది. మారుతున్న కాలంతో బాటు వివాహ వ్యవస్థ లోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. నేటి యువత జీవన విధానంలోను ఎన్నో మార్పులు వచ్చాయి. సహజీవనం పట్ల మొగ్గు చూపేవారు ఎక్కువ య్యారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో అన్ని రంగాల తో పాటు వివాహ వ్యవస్థలోను పెనుమా ర్పులు వస్తున్నాయి. దాని ఫలితమే పెళ్ళంటేనే భారం అనుకునేవారు ఎక్కువయ్యారు. ఇక వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పుస్తక జాతర్ల గురించి చాలా చక్కని సమాచారాన్ని అందించారు. చదరంగం ఆటకు సంబంధించిన విశేషాలు ఆసక్తికరంగా ఉన్నాయి. నవ్వుల్ పువ్వుల్‌లో జోక్స్ చాలా బాగున్నాయి. యువ హీరో సుధీర్ బాబు కబుర్లు ఆసక్తికరంగా ఉన్నాయి.

**- మార్పూరు. అజయ్ కుమార్, రామచంద్రాపురం.**

### నిధి మనోధైర్యం అద్భుతం

మైనస్ 59 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలుండే సైబీరియాలోని ఓ ప్రాంతంలో ఒంటరిగా కారులో 13 రోజులు ప్రయాణం సాగించి, 5 వేల కి.మీ. కవర్ చేసిన నిధి నిజంగా డేరింగ్ ఉమన్. సినిమాల్లో వర్ధమాన




నటుడిగా మంచి చిత్రాలు చేసిన సుధీర్ బాబు నటుడిగానే కాక బ్యాడ్మింటన్‌లోనూ చాంపియన్ అని తెలుసుకున్నాం. చదరంగం క్రీడ పుట్టు పూర్వోత్తరాలు, ఆటలో ఎత్తులు, జిత్తులు, ప్రపంచ రికార్డులు, ఆసక్తిని కలిగించాయి. చివరి కవర్ చిత్రాలు ఆర్ట్ గేలరీని తిలకిస్తున్న అను భూతిని కలిగించాయి. వైల్డ్ టర్కీ కథా కమా మిషు ఆసక్తికరంగా వున్నాయి.

**- టి.సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం**

### సేంద్రీయ గ్రామం

**8-1-2017** నాటి స్నేహ సంచికలో సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపి తన గ్రామాన్నే వ్యవసాయ గ్రామంగా మార్చి నేటితరానికి ఆదర్శంగా నిలిచిన కేరళీయుడు మోహన్ చవారా అభినందనీయుడు. అట్టమీది కథ 'పెళ్లి ముందు తర్వాత' నేటి 'పెళ్లి' స్వరూప స్వభావాలను సునిశితంగా అక్షరబద్ధం చేసి ఆలోచింపజేసారు. 'రైతు పర్వం' కవితలు రైతు సాధక బాధకాలను ప్రస్తుతించాయి. 'దుప్పటి' కథాకర్తకు అభినందనలు. 'తండ్రి పదానికి సిసలైన పర్యాయపదంగా నిలిచిన మహేష్' పాపా...అందరికీ రోల్‌మోడల్. 'జీవం క్షీరం వృక్షం' స్కెచ్ హృద్యంగా వుంది. 'ది గ్రేట్ గ్యాలరీ' దృశ్యాలు మంత్ర ముగ్ధుల్ని చేశాయి.

**- నేమాన సుభాష్ చంద్రబోస్, విశాఖపట్నం**

### దారం విరిస్తే

నాలుగు గోడల మధ్య ఏడు రంగుల జలపాతాల్ని నిలబెట్టినట్టు దారం పోగులని ఒక ప్రత్యేక శైలిలో వేలాడదీస్తూన్న మెక్సికో కళాకారుడు గేబ్రియేల్ డాయె కళానైపుణ్యం ఆకట్టుకుంది. పర్యావరణ మార్పుల కారణంగా తినే తిండి నుంచి తాగే నీరు, గాలి వరకు అన్నీ కలుషితమవుతున్నా అందరూ తమకేంపట్టనట్టు వ్యవహరిస్తుంటారు. అలాంటి వారికి భిన్నంగా తన గ్రామాన్ని సేంద్రీయ గ్రామంగా మార్చిన మోహన్ చవారాకి హ్యాట్స్ ఆఫ్. రైలు యాత్ర మార్పు కూత, ఎత్తుల మారి, నవ్వుల్ పువ్వుల్, కిసుక్కు చిత్రం బాగున్నాయి.

**- అమృతవర్షిణి, విజయవాడ**

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com




**ఓ చిన్నారి నేను లోకంలోకి వచ్చేశానంటూ అరిచిన తొలి ఏడుపుని విని కన్నతల్లి సంతోషంతో కళ్లు చెమ్మగిల్లి 50 ఏళ్లు అయిపోయింది. అతడి ఇప్పటి ఆలాపన విని ఉద్వేగంతో ప్రపంచం కన్నీరొలుకుతోంది. ఈ రెండు సంతోషాల మధ్య ఓ సంగీత సాగరాన్ని మథించేసిన ఆ వ్యక్తి పయనంలో విషాద గీతాలు ఎక్కువే. ఏఆర్ రెహమాన్ ఇప్పుడో సుప్రసిద్ధ సంగీతకారుడు. లివింగ్ లెజెండ్. కేవలం కళా రంగానికే పరిమితం కాక అటు సేవలోను ముందుండే రెహమాన్ ఈ మధ్యే రాజకీయాంశాల్లోను హోరు గానం చేస్తున్నాడు.**

# జీవిత పాట

రెహమాన్ అసలు పేరు దిలీప్ కుమార్ అని తెలిసే ఉంటుంది. 1966 జనవరి 6న చెన్నైలో జన్మించిన రెహ్మాన్ సగం జీవితం పూర్తి చేశాడు. తండ్రి ఆర్‌కె శేఖర్, తల్లి కరీమా బేగం. ఆర్‌కె శేఖర్ ఫిల్మ్ స్కోర్ కంపోజరే కాక తమిళం, మలయాళ సినిమాలకు మ్యూజిక్ కండక్టర్ కూడా. నాలుగేళ్లపుడు తండ్రికి క్యారేజీ ఇచ్చేందుకు అమ్మతో కలసి వెళ్లేవాడు. నాన్న చేసే పనిని గమనిస్తూ ఉండేవాడు. అలా సంగీతం అతనిలోకి ప్రవేశించింది. తొమ్మిదేళ్లకే అనుకోకుండా ఒకరోజు పియానోతో ఓ ట్యూన్ చేసి నాన్నకు వినిపించాడు. దానిని శేఖర్ తీసిన మలయాళ చిత్రం 'పెన్‌పడా'లో విలితెన్ కిన్నమ్ పాటగా మార్చారు. అప్పుడే కాదు ఇప్పుడూ అది అరుదైన ప్రతిభే. ఆ ప్రతిభ మరిన్ని స్వరాలు కూర్చుతుండగా రెహమాన్ తండ్రి శేఖర్ మరణించాడు. తండ్రి మరణంతో ఒక్కసారిగా పరిస్థితులు తారుమారయ్యాయి. రెహమాన్‌కు తల్లి, ముగ్గురు అక్కచెల్లెళ్లు. వారిని పేదరికం వెంటాడటంతో తన తల్లి కుటుంబ పోషణ కోసం సంగీత వాయిద్యాలను అద్దెకు ఇచ్చి వచ్చిన డబ్బుతో ఇల్లు జరిపేది. ఫీజు కట్టలేక స్కూలు మానుకున్న రెహమాన్ 11 సంవత్సరాల వయస్సులోనే కుటుంబ భారం నెత్తిపై వేసుకుని తల్లికి చేదోడుగా గిటార్, హార్మోనియం, పియానో, కీబోర్డు ప్లేయర్‌గా ఇళయరాజా మ్యూజిక్ ట్రూప్‌లో చేరాడు. అలాంటి కష్టకాలంలో నాన్న అడుగుజాడల్లో నడవటానికి అమ్మ కరీనా బేగం ఎంతో సపోర్టుగా ఉంది. త్వరగానే సంగీతం వారి జీవితాల్లో ఆనందాన్ని నింపింది. రెహమాన్ నాన్న స్నేహితుడైన మళయాళం స్వరకర్త ఎమ్‌కె అర్జున్ దగ్గర ఎన్నో గంటలు సంగీత సాధన చేశాడు. 13 ఏళ్లకే దూరదర్శన్‌లో వండర్ బెలూన్ కార్యక్రమంలో నాలుగు కీ బోర్డులపై ఒకేసారి మ్యూజిక్‌తో ఆటలాడి అత్యంత ప్రజాదరణను పొందాడు.

చిన్నవాడిగా నున్నప్పుడే రాజ్–కోటీ దగ్గర అసిస్టెంట్‌గా చేరి కొన్ని ప్రకటనలకు జింగిల్స్ సమకూర్చాడు. మలయాళ చిత్రం యోధతో పరిచయమై తెలుగులో 'రోజా' చిత్రంతో తన సత్తాను భారతదేశానికి చాటి చెప్పాడు. ప్రఖ్యాత సంగీత ప్రముఖులైన యం.యస్. విశ్వనాథన్, రమేష్ నాయుడు, రాజ్‌కోటి వంటి వారితో కలిసి ప్రదర్శనలు ఇవ్వడమే కాక జాకీర్ హుస్సేన్, కన్నాకుడి వైద్యనాథన్, ఎల్.శంకర్‌తో ప్రపంచ యాత్రలు చేశాడు. 'స్లమ్ డాగ్ మిలియనీర్' చిత్రంలో 'జయహో' పాటకు సంగీతాన్ని అందించి ప్రతిష్టాత్మకమైన 'గోల్డెన్ గ్లోబ్' అవార్డును కైవసం చేసుకున్న తొలి భారతీయు డయ్యాడు. రెహమాన్ చెన్నైలోని స్కూలులో పాశ్చాత్య శాస్త్రీయ సంగీతంలో డిప్లొమా చేశాడు. ఇప్పుడు అతడే అనేక సంగీత కళాశాలల్లో జీవిత పాఠమయ్యాడు.

**దిలీప్...రెహమాన్‌గా...**

రెహమాన్ అక్కకు 1984లో తీవ్రమైన జబ్బు చేసింది. అప్పుడు ఒక సూఫీ సాధువు బోధనలకు ఆకర్షితుడయ్యాడు. 1989 నాటికి రెహమాన్ కుటుంబం పూర్తిగా ఇస్లాంలోకి మారింది. అప్పుడు తన వయస్సు 23 సంవత్సరాలు. దిలీప్ కుమార్‌గా ఉన్న పేరును అల్లా రఖా రెహమాన్‌గా మార్చుకున్నాడు. తను జింగిల్స్ చేస్తున్న సమయంలోనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్ కొరకు వెతుకుతున్న మణిరత్నానికి రెహమాన్ జింగిల్స్ చాలా కొత్తగా, వినసొంపుగా వుండడంతో రోజా చిత్రానికి సంగీత దర్శకుడిగా ఎంచుకున్నాడు. ఈ చిత్రంలోని పాటలు అద్భుత విజయాన్ని సాధించి బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా 'రజత్ కమల్' నేషనల్ అవార్డు దక్కింది. చలనచిత్ర చరిత్రలోనే మ్యూజిక్ డైరెక్టర్ అవార్డు ఇవ్వడం అదే మొదటిసారి. అప్పుడు రెహమాన్ వయస్సు 24 సంవత్సరాలు. ఆ తర్వాత మణిరత్నం సినిమాలకు ఎక్కువగా రెహమానే మ్యూజిక్‌ని అందజేశాడు. తను అందుకున్న 4 నేషనల్ అవార్డులలో 2 మణిరత్నం మూవీస్ కావడం విశేషం.

**సంగీత సంద్రం**

'మొజార్ట్ ఆఫ్ మద్రాస్'గా పిలవబడే రెహమాన్ ఎన్నో అవార్డులను, రివార్డులను సొంతం చేసుకున్నాడు. ఇంతవరకు 4 నేషనల్ అవార్డులు, 6 తమిళనాడు స్టేట్ అవార్డులు, 15 ఫిలింఫేర్ అవార్డులు, 15 సౌత్ ఫిలింఫేర్ అవార్డ్‌లతో పాటు భారత ప్రభుత్వం అందించే పద్మశ్రీ, పద్మభూషణ్, 2009లో 'స్లమ్ డాగ్ మిలియనీర్' చిత్ర సంగీతానికి జంట ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకున్నాడు. బ్రెజిలియన్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే జీవిత కథాచిత్రం 'బర్త్ ఆఫ్ ఎ లెజెండ్'కు సంగీతాన్ని సమకూర్చారు. రెహమాన్‌కు భార్య సైరాభాను, పిల్లలు ఖతీజా, రహీమ్, అమన్ ఉన్నారు. తనే కాకుండా తన పిల్లల చేత కూడా సినిమాల్లో పాటలు పాడిస్తున్నాడు. యువసంగీత దర్శకుడు జీవి ప్రకాష్ రెహమాన్ మేనల్లుడు. ఈయన చెన్నైలో కెఎంకాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ టెక్నాలజీ అనే సంగీత కళాశాలను 27 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో పేద బాలల కోసం స్థాపించాడు. లండన్‌లోని మిడిల్‌సెక్స్ యూనివర్శిటీకి అనుబంధంగా ఈ కళాశాల పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ సంగీత కోర్సులను అందిస్తోంది. ✦

**తల్లి కరీమా బేగంతో చిన్నారి రెహమాన్**

# స్వయంకృషితో...

**ఆ అబ్బాయికి 'స్వయంకృషి' చాలా ఇష్టం. అందుకే ఎవరి సపోర్టు లేకపోయినా చిత్ర రంగంలో స్వయంకృషితో ఎదిగి పెద్ద హీరోల సరసనే తన చిత్రాలను రిలీజు చేస్తూ విజయాన్ని సొంతం చేసుకుంటున్నాడు శర్వానంద్. 'గమ్యం' సినిమాతో ఆరంభమైన తన విజయ 'ప్రస్థానం', 'జర్నీ' చేస్తూ 'ఎక్స్‌ప్రెస్ రాజా'లా దూసుకొచ్చి 'శతమానం భవతి' అంటూ స్థిరపడ్డాడు.**

● శర్వానంద్ తాతగారి ఊరైన విజయవాడలో జన్మించాడు. తండ్రి ఎంఆర్‌వి ప్రసాద్‌రావు వ్యాపారవేత్త, తల్లి వసుంధరాదేవి గృహిణి. అన్న కళ్యాణ్, అక్క రాధిక.

● పుట్టింది విజయవాడలోనైనా పెరిగింది హైదరాబాద్‌లో. బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యాభ్యాసం చేశాడు.

● శర్వానంద్‌ని నందూ, అనంద్ అని ముద్దుగా పిలుస్తారు.

● రాంచరణ్, దగ్గుబాటి రాణాలు తన క్లాస్‌మేట్స్. రాంచరణ్, తను 9వ తరగతి నుంచీ కలిసి బాడ్మింటన్ ఆడేవారు. రాణా 7వ తరగతి నుంచి స్నేహితుడు.

● శర్వానంద్ చదువులో యావరేజ్ స్టూడెంట్. తన మనసు ఎప్పుడూ చదువు కన్నా సినిమా ఆలోచనల చుట్టూ తిరుగుతుండేది.

● స్కూల్లో జరిగే డ్రామా, డాన్స్ పోటీలలో తన పేరు ముందుండేది.

● స్కూలుకెళ్లమని కారులోనో, ఆటోలోనో పంపిస్తే మధ్యలోనే దిగిపోతున్నాడని స్వయంగా పెద్దవారెళ్లి బలవంతంగా దిగబెట్టేవారట.

● చిన్నతనం నుంచి చదువు కంటే సినిమాలపైనే ధ్యాస ఉన్నందున ఇంటర్ కాగానే సినిమాల్లోకి వెళ్లాలని ఇంట్లో చెప్పగానే అందరూ అంగీకరించారు కానీ అమ్మ కనీసం డిగ్రీ అయినా పూర్తి చేయమని పంతం పట్టడంతో సికింద్రాబాద్‌లోని వెస్లీ కాలేజీలో చేరాడు.

● గ్రాడ్యుయేషన్ చదివేటప్పుడు 'ద హిందూస్ బెస్ట్ న్యూ ఫేస్' అనే కాంటెస్ట్‌కు ఎంపికయ్యాడు.

● ప్రతిరోజూ బ్యాడ్మింటన్ సాధనకు జూబ్లీహిల్స్‌కు వెళ్లేవాడు. ఆర్యన్ రాజేష్ కూడా అక్కడికి వచ్చేవాడు. అతని ద్వారా ముంబైలోని కిషోర్ నమిత్ కపూర్ నట శిక్షణాలయం గురించి తెలుసుకుని అందులో చేరాడు.

● 4 నెలల శిక్షణ తర్వాత హైదరాబాద్ తిరిగి వచ్చిన శర్వానంద్ సొంతగానే అవకాశాలు తెచ్చుకోవాలని రెండేళ్ల పాటు నిర్మాణ సంస్థల చుట్టూ తిరిగాడు.

● వైజాగ్‌లోని సత్యానంద్ యాక్టింగ్ స్కూల్ గురించి తెలుసుకుని అక్కడా శిక్షణ పొందాడు.

● అనుకోకుండా ఒక నిర్మాత, దర్శకుడు కొత్త నటుల కోసం స్కూలుకు వచ్చారు. ఆడిషన్ తరువాత 'ఐదో తారీఖు' అనే సినిమాకి హీరోగా ఎంపిక చేసుకున్నారు. అప్పుడు తన వయస్సు 19 సంవత్సరాలు. కానీ సినిమా పెద్దగా ఆడలేదు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

● 'గౌరీ' సినిమా ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు దర్శకుడు రమణ తనని చూసి హీరో స్నేహితునిగా అవకాశమిచ్చారు. చిన్న పాత్రలు చేయడం ఇష్టం లేకపోయినా అవకాశాల కోసం ఒప్పుకోక తప్పలేదు.

● వెంటనే 'యువసేన' సినిమాలో నలుగురు హీరోల్లో ఒక పాత్ర ఇచ్చారు. ఆ సినిమా హిట్టవడంతో మంచి పేరు వచ్చింది. అప్పుడే 'శంకర్‌దాదా ఎంబీబీయస్', 'సంక్రాంతి', 'లక్ష్మి' లాంటి సినిమాల్లో పెద్ద హీరోల సరసన నటించడంతో మంచి గుర్తింపు లభించి హీరోగా రీఎంట్రీకి పునాదులు వేశాయి.

● 'వెన్నెల' సినిమాలోని సైకో పాత్రతో అన్ని రకాల పాత్రలు చేయగలడనే నమ్మకాన్ని నిర్మాతలకు కలిగించాడు.

● 'అమ్మ చెప్పింది' సినిమాలో మానసిక ఎదుగుదల లేని కుర్రాడి పాత్ర తను చేసిన అన్నింటిలోనూ చాలా కఠినమైన పాత్ర అంటాడు శర్వానంద్.

● నిజానికి 'గమ్యం' సినిమా షూటింగ్ పూర్తి కాగానే అమెరికా వెళ్లాడు. కెరీర్‌ను మలుపు తిప్పుతుందో లేదో చతికిల పడతాడోననే ఆందోళన వెంటాడిందట. కానీ ఊహించని స్థాయిలో 'గమ్యం' ఇచ్చిన విజయం తన ఆనందానికి అవధుల్లేకుండా చేసింది.

● తర్వాత చిత్రం 'ప్రస్థానం' విజయం సాధించడంతో ఇక వెనుదిరిగి చూడలేదు. నటుడిగా మంచి పేరు వచ్చింది. గమ్యం తమిళ రీమేక్‌లో నటించి తమిళ ప్రేక్షకులను మెప్పించడంతో ఇక తనకు వరుసగా అవకాశాలు వచ్చాయి.

● 'జర్నీ' సినిమాలో మొదట హీరోగా అనుకున్న వ్యక్తి తప్పుకోవడంతో ఆ అవకాశం శర్వానంద్‌కు వచ్చింది. ఇది తమిళ, తెలుగు భాషల్లోనూ విజయవంతమైంది.

● శర్వానంద్‌కు స్వయం కృషి, ఆపద్బాంధువుడు, గీతాంజలి, ప్రేమ సినిమాలంటే ఇష్టం.

● శర్వానంద్ 2003 నుంచి ఇప్పటి వరకూ ఒక్క సంవత్సరం కూడా ఖాళీ లేకుండా తెలుగు, తమిళ చిత్రాలతో బాటు మలయాళ చిత్రాల్లోనూ నటించాడు.

● 'ఎంజియం ఎప్పోడమ్' అనే తమిళ చిత్రానికి 2012లో తొలి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు.

● 2010లో నటించిన 'అందరి బంధువయ్యా' చిత్రంలో 'జామ చెట్టుకి జామకాయలు' అనే పాటను పద్మప్రియాతో కలిసి పాడాడు.

● కథలను ఎంపిక చేసుకోవడంలో తనకు తానే సాటి. 'శతమానంభవతి'లో కోనసీమ యాసతో శర్వానంద్ మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వరుస హిట్లతో దూసుకెళుతున్న శర్వానంద్‌కు ఇది మరింత ఉత్సాహానిచ్చింది.

● సంక్రాంతి తనకు బాగా కలిసొస్తుందని చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ లాంటి పెద్ద హీరోల సినిమాలు రిలీజవుతున్నా గతేడాది 'ఎక్స్‌ప్రెస్ రాజా', ఈ ఏడాది 'శతమానం భవతి' సినిమాలతో హిట్లు కొట్టాడు.

● 'శతమానం భవతి' అంటూ గ్రామీణ ప్రాంతాల్లోని పండుగ వాతావరణం, వారి మధ్య అప్యాయతలను కళ్లకు కట్టినట్టు చూపించారు.

● శర్వానంద్ ఈ సంవత్సరం మూడు చిత్రాలు చేయబోతున్నాడు. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్న 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కానుంది.

# నవ్వుల్ - పువ్వుల్

### కిసుక్కు

**టీచర్:** చింటూ పేరెంట్స్‌ని తెలుగులో ఏమంటారు?

**చింటు :** కిరాయిలు చెల్లించండి అంటారు టీచర్..!

### ఫోబియా

**శ్రీను :** రక్తం చూడగానే తనకి కళ్లు తిరుగుతాయని చెబితే నువ్వెందుకు పడిపోయావ్?

**వేణు :** అది చెప్పింది నాకు ఆపరేషన్ చేయబోయే డాక్టర్....!



### తండ్రి ప్రేమ

**సునిల్ :** వురేయ్ మీ డాడి నీకు హోమ్ వర్క్ చేయడంలో సాయపడతాడా...?

**బంటి:** లేదు...! మొత్తం ఆయనే చేసేస్తాడు.



### టికెట్

**టీసీ :** అదేంటయ్యా ట్రైన్ టికెట్ కొనకుండా ప్లాట్ ఫారం టికెట్టు తీసుకున్నావ్?

ప్రయాణికుడు : దిగేది ప్లాట్‌ఫారం మీదేగా...

### అతితెలివి

**వరుణ్ :** నువ్వు ప్రింట్ చేసిన దొంగ నోట్లని పోలీసులు అంత తేలిగ్గా ఎలా పట్టుకున్నారు?

**అరుణ్ :** నాణ్యత బావుండాలని కాస్త మందంగా ముద్రించా....!




**కిసుక్కు చిత్రం**

నాకు నచ్చిన కార్టున్



**ఇల్లస్టేటర్- మార్కో మెల్‌గ్రాటి (క్రెడిట్స్)**

**సేకరణ - లక్ష్మణ్, విజయవాడ**

# అదృశ్య వ్యాపారి

## ఆన్‌లైన్‌లోకే అన్నీ

'పాముకోర దేగరెక్క ఈ కాలానికి చిహ్నం
పూలతేనె నెమలిరెక్క ఒక మిథ్యా ప్రమాణం
నా ప్రవృత్తి పసుపు వన్నెల పెద్దపులిగా
పరుచుకొంది
ఏదో విపత్ దూరంగా మబ్బులలో దాగివుంది'

- కంచర్ల రాజాబాబు
9490099231

**ఈ కాలం చెడుకాలం. పాడుకాలం. పూర్వకాలం అంతా మంచికాలమని కాదు కానీ, ఎలాంటి వారిలోనైనా రవ్వంత మానవత్వం కనబడేదని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. ఈకాలం మానవత్వం మంటగలిసిన కాలం. అందుకే ఈ కాలాన్ని పాము కోరతోనూ, దేగ రెక్కతోనూ పోల్చాడు కవి. పాము కోర విషానికి చిహ్నం. దేగ రెక్క తనకంటే బలహీనమైన కోడి పిల్లను, పక్షి పిల్లను ఎత్తుకెళ్లిపోతుంది. దేగ దౌర్జన్యానికి చిహ్నం. బలహీనుడైన తోటి మానవుడ్ని బలమైన మానవుడు దోచుకుని అణగదొక్కుతాడు. ఒక్కోసారి తన మార్గానికి అడ్డువస్తే చంపుతాడు కూడా. ఎప్పుడో తిలక్ చెప్పిన ఈ మాటలు... అక్షర సత్యాలని రుజువు చేశాడు ఓ డిజిటల్ వ్యాలెట్ కంపెనీ సిఇఒ. ఆయన మాట తీరు చూస్తే... 'నా ప్రవృత్తి పసుపు వన్నెల పెద్దపులిగా పరుచుకొంది' అన్న వాక్యం నిజమే అనిపిస్తుంది. 'ప్రజల బలహీనత మీద దెబ్బ కొట్టడం చేతనయితే... ఏ వ్యాపారం అయినా రాణిస్తుంది' అని ఓ రచయిత చెప్పినట్టుగా... ప్రజల బలహీనతను అవసరంగా మలచి... దానిపైనే వ్యాపారం చేయడం... దానికి చట్టమే రక్షగా నిలవడం నేటి కార్పొరేట్ వ్యాపార నీతి. ఇప్పుడు ప్రపంచం కుగ్రామమై, అరచేతిలో స్మార్ట్‌ఫోన్ విన్యాసం చేస్తోంటే.... ఒక్క క్లిక్‌తో దేశంలోని ఏ మూల నుంచైనా కావాల్సిన వస్తువులను తెప్పిస్తున్నారు. ఈ స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలు రాజకీయుల అండదండలతో దేశంలోని చిన్నా పెద్ద వ్యాపార సంస్థలన్నింటినీ దేగ తనకంటే బలహీనమైన కోడిపిల్ల, పక్షిపిల్లను చంపుకు తిన్నట్టుగా.. ఇవి ఒక్కో సంస్థనూ చంపుకు తినేస్తున్నాయి. ఇప్పుడు ఆన్‌లైన్ వ్యాపారం కూడా వేయి తలల నాగుబాములా విస్తరిస్తోంది.**

ఈ మధ్య ఈ-కామర్స్ రాకతో షాపింగ్ యొక్క తీరు, పరిధి, విస్తృతి అన్నీ మారిపోయాయి. షాప్‌లకి వెళ్లి షాపింగ్ చేయాలి అనే సాంప్రదాయ షాపింగ్ ధోరణులను ఆన్‌లైన్ షాపింగ్ అనేది సంపూర్ణంగా మార్చివేసింది. మొదట్లో కొన్ని అంశాలకే పరిమితం అయిన ఈ ఆన్‌లైన్ షాపింగ్ క్రమంగా తన విస్తృతిని పెంచుకుంటుంది. నేడు ఆన్‌లైన్‌లో దొరకని వస్తువేదీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ కంపెనీలు కూడా పోటీ పడి మరీ దాదాపు అన్ని వస్తువులనూ ఆన్‌లైన్‌లో అందిస్తున్నాయి. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు కూడా ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. ఇంటర్నెట్ షాపింగ్ ద్వారా మనం ప్రపంచం మొత్తంలో ఎక్కడ నుండైనా షాపింగ్ చేయవచ్చు. వివిధ రకాల వర్తకుల మధ్య ధరలను పోల్చి చూడవచ్చు. వీటిలో మనకు నచ్చిన వస్తువును నచ్చిన ధరలో కొనుగోలు చేయవచ్చు. బయటికెళ్లి షాపింగ్ చేసే దానికన్నా ఇంట్లోనే కంప్యూటర్ ముందు కూర్చుని మనం కొన్న వస్తువు నేరుగా మన ఇంటికే వచ్చే విధంగా షాపింగ్ చేయవచ్చు. అందుకనే మన దేశంలో ఈ-కామర్స్ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పుడు చిన్న చిన్న స్టోర్ల వ్యాపారులు సైతం ఆ ఆన్‌లైన్ బిజినెస్ రంగంలోకి అడుగుపెడుతున్నారు. చిన్నా చితకా వెబ్‌సైట్లతో అమ్మకాలు సాగిస్తూ పెద్ద సంస్థల వ్యాపార జోరులో కొట్టుకు పోకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ పెద్ద సంస్థల ముందు వీరి వెబ్‌సైట్లు పేర్లు కూడా వినపడే అవకాశం కనిపించడం లేదు. అనేక సంస్థలు ఈ రంగంలో దూసుకుపోతున్నాయి. రకరకాల ఆఫర్లను ప్రకటిస్తూ వినియోగదార్లను తమవైపు ఆకర్షించడం ద్వారా చిన్నాచితక వ్యాపారులను మింగేస్తున్నారు. పైకి కనిపించేంత పారదర్శకంగా ఈ వ్యాపారం వుండదని విమర్శలున్నాయి. ఇదంతా చూడటానికి చాలా సౌకర్యవంతంగా ఉన్నట్టుగానే అనిపిస్తుంది. ఆకర్షించే ఆఫర్లు... భారీ డిస్కౌంట్ల సునామీలో కొట్టుకుపోతుంటామే తప్ప దీని వెనుక జరుగుతున్న అదృశ్య వర్తకం, లబ్ధి పొందే అదృశ్య శక్తుల గురించి మాత్రం బయటి ప్రపంచానికి తెలియదు.

## డిస్కౌంట్ల వెనుకున్న రహస్యం

బిగ్ సేల్, గ్రేట్ సేల్... ఎలక్ట్రానిక్ డేలు... ఇవన్నీ ఈ-కామర్స్ సైట్‌లు వినియోగదారులను ఆకర్షించడానికి పడుతున్న పాట్లలో కొన్ని. ఏదైనా పండుగ ఉన్నా లేకపోయినా తమ విపరీతమైన ఆఫర్‌లతో ఊదర గొడుతుంటాయి. వీటిని చూసి పోటీ సైట్‌లు వాటికి కూడా ఫెస్టివల్ సేల్స్ ఉన్నప్పటికీ వినియోగదారులు ఎక్కడ జారిపోతారో అన్న భయంతో భయంకరమైన ఆఫర్‌లతో తమ హోం పేజీలను నింపేస్తున్నాయి. అసలు ఈ ఫెస్టివ్ సేల్‌ల వెనుక ఉన్న రహస్యం ఏమిటి? ఈ కామర్స్ కంపెనీలు ఇలా ఎందుకు తయారయ్యాయి? భారీ డిస్కౌంట్‌ల వెనుకున్న మతలబు ఏంటనేది నిశితంగా గమనించినట్లయితే ఈ సేల్‌లలో లభించే డీల్‌లు అన్నీ ఏమంత గొప్పగా కనిపించవు. ప్రతి డీల్‌లోనూ MRPలను పెంచేసి ఈ పెంచిన MRPలపై డిస్కౌంట్‌లు ప్రకటించేస్తారు. కొంచెం జాగ్రత్తగా ఆలోచిస్తే చిన్న పిల్లలకు కూడా ఇది అర్థం అయిపోతుంది. అసలు మనం ఎప్పుడైనా MRPకే వస్తువులను కొంటామా? మరి అలాంటపుడు ఈ ఫెస్టివ్ సేల్‌ల వలన మనకు కలిగే లాభం ఏమిటి? ఈ కంపెనీలు ప్రకటించిన గొప్ప డీల్‌కు ఆకర్షితులమైపోయి ఆ వస్తువులను కొనేస్తాము. ఇలా అవసరమున్నా లేకున్నా వస్తువులు తక్కువకే వస్తున్నాయేమో కదా అని కొనేస్తాము. అమ్మకాలు లేని వస్తువులను వెర్రిగా కొనేలా చేయడమే వీటి రహస్యం. నిజానికి మార్కెట్‌లో విఫలమైనవే ఈ ఆఫర్ల మోతలో ఎక్కువగా కనిపిస్తుంటాయి.

మరొక అంశం... మనం ఈ సైట్‌లలో 80శాతం డిస్కౌంట్‌లను చూస్తూ ఉంటాము. ఇది కచ్చితంగా వినియోగదారులను తప్పుదోవ పట్టించడమే. ఇలాంటి భారీ డిస్కౌంట్‌లను ఎవరూ నమ్మరు. నమ్మకపోగా ఇలాంటి డిస్కౌంట్‌లను ప్రకటించిన సంస్థలపై వ్యతిరేక అభిప్రాయాన్ని ఏర్పరచుకునే అవకాశం ఉంది. మరొక పక్క ఈ ఫెస్టివ్ సేల్స్ అనే ప్రకటనల వలన ఈ-కామర్స్ సైట్‌లకు వచ్చే విజిటర్స్ సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. ఎలాగో షాపింగ్‌కు ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తారు కనుక ఏదోటి కొనకుండా ఉండలేరు. ఈ దారుణ విపరీత పోకడలకు ప్రస్తుతం ఉన్న ఏదీ అతీతం కాదు. ఒకదాన్ని మించి మరొకటి తారాస్థాయిలో పోటీపడుతూ ఈ ఊహాతీత ధరలనూ డిస్కౌంట్‌లనూ నిస్సిగ్గుగా ప్రకటించేస్తూ ఉంటాయి. దీనికి ఏదీ మినహాయింపు కాదు.

## ఆన్‌లైన్ మోసాలు

ఆన్‌లైన్ ప్రపంచంలో షాపింగ్ చేసేవారి సంఖ్య చాలా ఎక్కువగానే ఉంటుంది. వేల కోట్ల రూపాయల మార్కెట్‌గా అవతరించింది. ఎక్కడ డబ్బుంటే అక్కడ మోసాలు ఉంటాయి. సైబర్ క్రిమినల్‌ల దాడులు జరుగుతుంటాయి. పలు ఆన్‌లైన్ వెబ్‌సైట్ల పేర్లలో చిన్న చిన్న తేడాలతో పుట్టగొడుగుల్లా నకిలీల్ని రూపొందించి సొమ్ము కొట్టేసే ప్రయత్నాలు చేస్తుంటారు. హ్యాకింగ్ సమస్యా ఉంది. ఇంతే కాదు డిజిటల్ వ్యాలెట్ల భద్రత ఎంతవరకన్నది సమస్య వచ్చేంత వరకు తెలీదు. బగ్గింగ్ వంటి సమస్యలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతుంటాయి. నకిలీ వెబ్‌సైట్లతో వినియోగదారుల డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు తస్కరించి అకౌంట్లలోని డబ్బంతా అమాంతం ఎత్తేసే ఘటనల

## 'ఈ' పోకడలకు కారణం?

**ఈ**-కామర్స్ సంస్థలన్నీ ఇలాంటి ఫెస్టివ్ సేల్‌లను, డిస్కౌంట్లను ప్రకటించడానికి ప్రధాన కారణం... పోటీ. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వినియోగదారులను తమవైపుకు తిప్పుకోవాలనే ఈ పోటీలో ఈ కంపెనీలన్నీ చావోరేవో అనే రీతిలో హోరాహోరీ పోటీకి దిగుతున్నాయి. స్థానిక వినియోగదారుని అవసరాలను గురించి ఆలోచించే అవకాశం ఉంటుందా అనేది ప్రశ్నే. భారతీయ వినియోగదారులపై ఈ కంపెనీలకు ఎంత నమ్మకం ఉందో తెలియడానికి ఈ ఫెస్టివ్ సేల్‌లకు మించిన ఉదాహరణ మరొకటి లేదని చెప్పవచ్చు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే... గరిష్ఠ ధరలపై 25 శాతం వరకు డిస్కౌంట్ అనేది సాధారణంగానే చూస్తుంటాం. ఎప్పుడైతే వీటి MRPలు పెంచి వేసి ఆ డిస్కౌంట్‌ను 80 శాతంగా చూపిస్తున్నారో వినియోగదారుడు తన విచక్షణను కోల్పోయి దాని వైపు ఆకర్షితుడు అవుతున్నాడు. ఈ విపరీత పోకడలకు మరొక కారణం ఈ-కామర్స్ సైట్‌ల దగ్గర, కంపెనీల దగ్గర ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న స్టాక్. ఎప్పటికప్పుడు కొత్త మోడల్‌లూ, కొత్త ఫీచర్లు, సరికొత్త వెరైటీలో మార్కెట్‌లోనికి వస్తూ ఉంటాయి. వినియోగదారుడు సహజంగానే కొత్తవాటి వైపు ఆకర్షితుడవుతాడు. అలాంటపుడు పాత స్టాక్ పేరుకు పోతుంది. దానిని ఎలాగోలాగా అమ్మేయక పోతే కోట్లలో నష్టం వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటిక వేలాది, లక్షలాది ప్రోడక్ట్‌లు కోట్ల సంఖ్యలో కొనుగోళ్లకు ఎదురుచూస్తున్నాయి. వీటిని వదిలించుకుంటేనే కొత్త వాటికి మార్కెట్. అందుకనే మార్జిన్ లాభం చూసుకుని అయినా సరే ఉన్న స్టాక్‌ను వదిలించుకోవాలనే ఉద్దేశంతో డిస్కౌంట్‌లు ప్రకటించేస్తూ ఉంటారు.



అంతేకాదు... సాంకేతిక మీడియాలో ఇచ్చే లింక్‌ల ద్వారా ఫెస్టివ్ సేల్‌లో షాపింగ్ చేస్తే వాటికి ఒనగూరే ఆర్థిక ప్రయోజనాలు ఒకటైతే వినియోగదారుని అయోమయానికి గురిచేయడం ద్వారా అతని ఆలోచనా శక్తిని నాశనం చేయడం, వారు చెప్పిందే వినియోగదారుడు నమ్మాలి అనుకోవడం, ప్రతీ విషయం మేమే ముందు చెప్పాము అని గొప్పలు చెప్పుకోవడం ఇలా చాలా ఉన్నాయి. ఇలాంటి వాటికీ ప్రాచుర్యం కల్పించడం ద్వారా ప్రయోజనం పొందొచ్చునేది ప్రస్తుత మీడియా ట్రెండ్‌గా మారిపోయింది.

వార్తల్ని చదువుతున్నాం. ఆన్‌లైన్‌లో చూపించేది ఒక వస్తువైతే ఇంటికి చేరేది మరో వస్తువు. చెక్కు చెదరని ప్యాకింగ్‌లా కనిపించిన దానిలో రాళ్లు రప్పలూ పెట్టి ఉడాయించేస్తున్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇవే కాదు వస్తువుల నాణ్యత విషయంలోను అసంతృప్తి కనిపిస్తోంది. రకరకాల చిన్నా, పెద్ద ఆన్‌లైన్ స్టోర్లలో వస్తువుల డిస్క్రిప్షన్ చాంతాడంత ఉండే సరికి అదంతా చదివి లోటుపాట్లు తెలుసుకుని కొనేవాళ్లు తక్కువ. ఊహించింది ఒకటైతే చేతికొచ్చేది మరొకటి. కొందరికి ఆన్‌లైన్ స్టోర్ల రివ్యూలు చదివి కొనే అలవాటు ఉంటుంది. వీటిని నమ్ముకుంటే ఒక్కోసారి తప్పులో కాలేసినట్టే. కొందరు కావాలని రాస్తుంటారు. కొందరు తమలాగా మరొకరికి సత్తు సరుకు అందితే చూసి ఆనందించాలని రాస్తుంటారు. ఇవే కాదు డిజిటల్ మాయాజాలం మనుషుల అవతార్‌లనే కాదు వస్తువుల అవతార్‌లను కూడా చేసేస్తోంది. ఒక్క సూది లేకుండానే స్టోర్ నిండా వస్తువులు చూపించి డబ్బులు దండుకుని బిచాణా ఎత్తేసే సంస్థలూ ఉన్నాయి. స్టాక్ అయిపోతుందంటూ హడావిడి చేసేసి అక్కరకు రాని వస్తువులను అంటగట్టేసే ప్రచారమూ ఎక్కువే. ఇవే కాదు ఏదైతే బంపరూ, సూపరూ ఆఫరూ అని చెబుతారో సరిగ్గా అవే త్వరగా అయిపోయాయంటూ సోల్డ్ ఔట్ అని చిన్న కరెక్షన్‌లు చేసేస్తుంటారు. వినియోగదారులు ఆయా సంస్థల మోసానికి గురవుతూనే వున్నారు. ఈ ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వినియోగదారులు ఆర్డర్ చేసిన వస్తువులకు బదులు రాళ్లు రప్పలు రావడమనేది తీవ్రమైన విషయంగా పరిగణించాలి. తాజాగా ఇటీవల ఓ యువకుడు ట్యాబ్ బుక్ చేస్తే రాళ్లు వచ్చాయి. ఫిర్యాదు చేస్తే స్పందించేవాళ్లే కరువవ డంతో అతను పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది. శ్రీధర్ అనే వ్యక్తి.. నవంబర్ 2న అఫీకేషన్ ద్వారా రూ.34 వేల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను బుక్ చేసుకున్నారు. దసరా పండుగనాడు ఆ బుకింగ్‌కు సంబంధించిన పార్సిల్‌ను డెలివరీ బాయ్ తీసుకొచ్చాడు. పార్సిల్‌ను శ్రీధర్ తెరిచి చూశాక.. ల్యాప్‌టాప్‌కు బదులు ప్లైవుడ్ ఉండటంతో అతను కంగుతిన్నాడు. మోసం తెలుసుకున్న తర్వాత డెలివరీ బాయ్‌కి ఫోన్ చేయగా.. 'నాకేమీ తెలియదని, ఏం చేసుకుంటావో చేసుకోమని' అన్నట్లు శ్రీధర్ చెప్పారు. ఈ

వ్యవహారంపై స్నాప్‌డీల్ కంపెనీకి కూడా ఫిర్యాదు చేశారు. కాగా, గతంలోనూ ఇలాంటి మోసాలు చోటుచేసుకున్నప్పుడు ఆయా సంస్థలు ఆయా డెలివరీ బాయ్స్‌తోపాటు స్థానిక డిస్ట్రిబ్యూటర్లపైనా చర్యలు తీసుకున్న సందర్భాలున్నాయి.

## పోటీ స్టంట్‌లు

ఈ-కామర్స్ రంగంలో దిగ్గజ సంస్థల మధ్య పోటీ కూడా ఓ పబ్లిసిటీ స్టంట్‌గానే వుంటుంది. ఈ సంస్థలు ఒకరిపై ఒకరు పోటీపడుతూ వివాదాలను సృష్టిస్తూ వార్తలలో వుండటానికి ప్రయత్నిస్తుంటారు. దీనికి అతి పెద్ద ఉదాహరణే ఇటీవల జరిగిన ఓ సంఘటన. అదీ... రెండు భారీ, పోటీ ఆన్‌లైన్ స్టోర్ దిగ్గజాల మధ్య వివాదం కావడం ఆసక్తికరంగా మారింది. ఓ మొబైల్ ఫోన్ విక్రయాల విషయంలో ఈ రెండిటి మధ్య పోరు షురూ అయింది. నిజానికి ఆ ఫోను ఉత్పత్తిదారుకు మొదటి ఆన్‌లైన్ సంస్థకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు దానిలోనే ఉత్పత్తిని విక్రయించాలి. కానీ... అంతలోనే రెండో ఆన్‌లైన్ సంస్థ ప్రత్యేక ఆఫర్ల పేరుతో డిస్కౌంట్ సేల్ ప్రకటించి అందులో ఈ ఫోన్‌ను దాదాపు రూ.19 వేలకు విక్రయిస్తామని ప్రకటించింది. ఈ ధర తొలి సంస్థలో విక్రయ ధర కంటే రూ.9 వేలు తక్కువ. ఇంకేముంది... రెండో ఆన్‌లైన్ సంస్థ ప్రకటనతో రెండింటికీ దిమ్మ తిరిగిపోయింది. బయటపడకపోయినా మొదటి ఆన్‌లైన్ సంస్థ ఉత్పత్తిదారును అనుమానించింది. తమతో డీల్ కుదుర్చుకుని రెండో ఆన్‌లైన్ సంస్థతోనూ బేరం చేసుకుందా అని డౌట్ పడింది. మరోవైపు ఉత్పత్తిదారు కూడా కంగారు పడింది. ఇదెలా సాధ్యమని షాక్ అయింది. అయితే... తాము రెండో ఆన్‌లైన్ సంస్థతో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదని, ఫోన్ అమ్మకాల కోసం ప్రత్యేక డీల్ కుదుర్చుకున్నామని ట్విట్టర్‌లో ప్రకటించింది. దానికన్నా తక్కువకు అంది స్తామని ప్రకటన రావడాన్ని తప్పుబట్టింది. తాము ప్రత్యేకంగా డీల్ కుదుర్చుకుని ఈ ఫోన్ విక్రయిస్తున్నామని, అనధికారికంగా జరిగే లావాదేవీల్లో తమకు ఎలాంటి సంబంధం లేదని, కస్టమర్లు మోసపోవద్దని సంస్థ చెబుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఒక సంస్థలో మాత్రమే దొరికేలా రిలీజ్ చేసిన ఈ ఫోన్ మరో సంస్థ ఎలా విక్రయించగలదన్నది ప్రశ్న. అంతేకాదు.. ఒక సంస్థలో అఫీషియల్ విక్రయాల్లో ఫోన్‌కి వారంటీ ఉండగా.. మరో సంస్థలో వారంటీ లేదు. దీంతో గ్రే మార్కెట్ ప్రశ్న తలెత్తుతుంది.

## చిన్న షాపులు గిలగిల

కేవలం దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులే ఎక్కువ అమ్మకాలనుకుంటే ఈ మధ్య కిరాణా కొట్టు కూడా ఆన్‌లైన్‌లో వెలసింది. అంతకు ముందు ఫోన్‌లో ఆర్డరిస్తే ఇంటికి డెలివరీ చేసేదే ఇప్పుడు ఆన్‌లైన్ స్టోర్‌గా నయా అవతారం ఎత్తేసింది. పెద్దబాస్కెట్ల పేర్లతో కార్పొరేట్ ఆన్‌లైన్ సంస్థలు వచ్చిన తర్వాత చిన్న చిన్న కిరాణా, కూరగాయల వ్యాపారులు సైతం నష్టపోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. మొత్తంగా ఆన్‌లైన్‌లో పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు కాలుమోపడంతో వ్యాపార నీతి అడుగంటింది. చిన్నచేపను పెద్ద చేప మింగడమే ఆనవాయితీగా మారింది. ఆన్‌లైన్ స్టోర్లలో కొన్ని

బ్రాండ్లకు పెద్ద పీట వేసినట్టు కనిపిస్తుంది. ఎంత వెదికినా తొలుత కనిపించేవి బడాబడా బ్రాండ్లే. ఎక్కడో చివరనో మూలనో నక్కినట్టుగా అదనపు బ్రాండ్లుంటాయి. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న సంస్థలు, కుటీర పరిశ్రమలకు చెందిన వస్తువులకు మార్కెట్ కష్టమవుతోంది. పెద్ద ఆన్‌లైన్ స్టోర్లు ప్రత్యేకంగా ప్రేమించే, అభిమానించే సంస్థల మార్కెట్ విస్తృతమవుతోంది. ఒక్కోసారి కొన్ని వస్తువులను ఉత్పత్తిదారు, ఆన్‌లైన్ స్టోర్ సంస్థ కలసి రూపొందించి కేవలం అక్కడే లభ్యమయ్యేట్టు కొత్త పరిణామాల్ని చూస్తున్నాం. సాధారణ షాపుల్లో ఇవి దొరకవు. అంటే వ్యాపారాన్ని కేంద్రీకృతం చేస్తున్నట్టే నియంత్రిస్తున్నట్టే. చిన్న ఉత్పత్తిదారులకు స్పేస్ లభ్యత కష్టమవుతోంది. ప్రచార ఖర్చు, నిర్వహణ ఖర్చు, ప్రదర్శన ఖర్చు వంటివి తగ్గడంతో స్థానిక మార్కెట్‌ల కన్నా కొన్ని వస్తువులను తక్కువగా ఇవ్వగలుగుతున్న ఆన్‌లైన్ స్టోర్లతో స్థానిక




షాపులు పోటీ పడలేక చతికిలపడుతున్నాయి. మూతపడుతున్నాయి. ఓ వైపు నుంచి బడా షాపింగ్ మాల్స్, కార్పొరేట్ చైన్ సూపర్ మార్కెట్‌ల దాడి, మరో వైపు ఆన్‌లైన్ స్టోర్ల దూకుడుతో చిన్న చిన్న షాపులన్ని గిలగిలలాడిపోతున్నాయి.

## గ్రే మార్కెట్ అంటే ఏంటి..?

ఏ వస్తువునైనా తయారుచేసే వ్యక్తి నుంచి నేరుగా కాకుండా ఇతర మార్గాల్లో దాన్ని సంపాదించి విక్రయించే వేదికను గ్రే మార్కెట్ అంటారు. అసలు వస్తువు తయారైన చోటే అది తయారుకావొచ్చు.. వేరే చోట కావొచ్చు.. తయారీదారే దాన్ని ఇవ్వొచ్చు.. వేరే మార్గాల్లో సంపాదించొచ్చు.. కానీ, దానికి తయారీదారు మార్కెట్లోకి రిలీజ్ చేసే అధికారిక ఉత్పత్తికి ఇచ్చే హామీలు, గ్యారంటీలు, సర్వీసింగ్ సేవలు ఉండవు. అంటే... తయారీదారు కానీ, ఇతరులు కానీ అనధికారికంగా విక్రయించిన ఉత్పత్తన్నమాట. ఇప్పుడు ఇలాంటివి ఎలా సంపాదిస్తున్నారనేది పక్కనపెడితే ఇందులో ఏదో మతలబు ఉందన్నది మాత్రం అర్థమవుతోంది. ఓ సంస్థతో డీల్ కుదుర్చుకున్నాక మరో సంస్థ ప్రొడక్ట్‌ని విక్రయిస్తానని ముందే ప్రకటించినప్పుడు న్యాయపరంగా దాన్ని అడ్డుకునే అవకాశం ఉంది. కానీ.. అలా చేయడం లేదు. పోటీ సంస్థలైనా చర్యలు తీసుకునే ప్రయత్నం చేయలేదు... సో.. ఇదంతా ప్రొడక్ట్ పబ్లిసిటీ కోసం పన్నిన వ్యూహమని.. ఆథరైజ్డ్‌గా, అనాథరైజ్డ్‌గా విక్రయాలు చేయడానికి వేసిన ప్లానని కూడా పలువురు అంటున్నారు. దీన్ని బట్టి అందరూ కలిసే చేస్తున్నారా..? అనే అనుమానం బలపడుతోంది. ఈ వ్యాపారాల్లోని అన్ని లొసుగులూ ప్రభుత్వాలకు, అధికారులకు తెలియకుండా జరిగే అవకాశం లేదు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో బలిపశువు వినియోగదారుడు.

### తెర వెనుక కథ

'పెద్దల' అండదండలతో రాకెట్ వేగంతో దూసుకుపోతోన్న డిజిటల్ వేలెట్ సంస్థలు ఒక్కరోజులో వందల కోట్ల వ్యాపారాలు చేస్తున్న చిత్రాలు మనం చూస్తున్నాం. నోట్ల రద్దు వంటి విధానాలతో  ఒక్కసారిగా వందల కోట్ల లాభాలను గడించి రాత్రికి రాత్రే బడా కార్పొరేట్లుగా పెరిగిపోతున్న చిన్న స్టార్టప్ కంపెనీల విచిత్రాలు విని ఆలోచనలో పడాల్సిన పరిస్థితి. మొబైల్ రీఛార్జీలకే పరిమితమైన ఓ సంస్థ అచిరకాలంలోనే పేమెంట్ బ్యాంకు స్థాయిని అందుకుంది. ఇలాంటి విపరిణామాల వెనుక ఉన్న అదృశ్యశక్తి ఎవరనేది దేశమంతా తెలిసిన విషయమే. వీటిలో బహుళ జాతి సంస్థలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాయి. ఇవి చిన్న సంస్థలను మింగేసిన బహుళ జాతి కార్పొరేట్ కంపెనీలుగా అవతరించాయి. ప్రస్తుతం మనదేశంలో డిజిటల్ వ్యాలెట్ యాప్‌లను  కోట్ల మంది వినియోగిస్తున్నారు. ముంబై, బెంగళూరు, పుణె, చెన్నై, కోల్‌కతా లాంటి మహా నగరాలతో జాతీయ స్థాయిలో అనేకానేక ప్రాంతీయ కార్యాలయాలు ఆరంభించాయి సంస్థలు. ఆఫ్రికా, ఐరోపా, మధ్యప్రాచ్యం, ఈశాన్య ఆసియా నుంచి భారీ పెట్టుబడులను ప్రోది చేసుకుంటున్నాయి. అంతర్జాతీయ బడా పెట్టుబడిదారుల పెట్టుబడుల వరద పోటెత్తుతోంది. పదేళ్లలో చేయాల్సిన పని తాము ఏడాదిలోనే చేశామని గొప్పలు పోతోందంటే... వీటి ఎదుగుదలకు కారణం ఎవరు? దీనివలన నష్టపోయిందెవరు? 'మాది సైకిల్ కాదు, ఆటోకాదు యుద్ధ ట్యాంకు.. అడ్డొచ్చిన వాటిని పచ్చడి చేస్తూ ముందుకు పోతామని' ఓ సంస్థ సిఇవో ఏ ధైర్యంతో అన్నాడో అందరికీ తెలిసిందే.

ఇప్పటికే వినియోగదారులను మోసగించిన ఆరోపణలతో కొన్నింటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ వద్ద పలు కేసులు విచారణలో ఉన్నాయి. డిజిటల్ పేమెంట్స్ జపం చేస్తున్న పాలకులకు ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపొందించాలనే యావే తప్ప సైబర్ నేరాలను నిరోధించే చిత్తశుద్ధి కొరవడటం ప్రమాదకరం. ఇప్పటికైనా డిజిటల్ వ్యాలెట్‌ల ఫీవర్ తగ్గించుకొని ప్రజల ప్రయోజనాలు రక్షించడం ముఖ్యం. నోట్ల రద్దు ద్వారా సహకార సంస్థలను నిర్వీర్యం చేసిన పాలకులు ఇప్పుడు గ్రామగ్రామనా కార్పొరేట్ కంపెనీలు డిజిటల్ మనీ సేవలను అందించేందుకు పచ్చ జెండా ఊపడం అత్యంత ప్రమాదకరం. దేశంలో సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సరైన మౌలిక సదుపాయాలు, సాంకేతికతలు లేవంటూ నిపుణులు హెచ్చరిస్తున్నా కూడా పాలకులు పట్టించుకోవడం లేదు. అక్షరాస్యత, డిజిటిల్ అక్షరాస్యత వంటి విషయా లను పరిగణనలోకి తీసుకోవడం లేదు.



# జపాన్ స్టార్ పుతిన్..!

అవును నిజమేనండి. రష్యా అధ్యక్షుడు పుతిన్ జపాన్‌లో ఓ సెలబ్రెటీలా వెలిగిపోతున్నాడు. అతడి ముఖచిత్రాలకు డిమాండ్ భారీగా ఉంటోంది. యూత్‌కు పుతిన్ స్టైల్, బాడీ లాంగ్వేజీ క్రేజ్ ఎక్కువైంది. ఇదంతా ఎలా తెలిసిందంటే ఓ కేలెండర్ ద్వారా. రష్యా ప్రభుత్వం అనుమతితో దేశాధ్యక్షుని ముఖ చిత్రాలతో కేలెండర్లు ముద్రిస్తుంటారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చెందిన మెఢీ సాద్నిక్ కంపెనీ అచ్చేసే ఆ కేలెండర్లలో ప్రతి నెలా ఓ పుతిన్ ప్రత్యేక చిత్రం ఉంటుంది. ఎనిమిది భాషల్లో పుతిన్ కొటేషన్లు ఉంటాయి. ఈ కేలెండర్లను లాఫ్ట్ అనే పుస్తక ఫ్రాంఛైజీ జపాన్‌లో అమ్మేందుకు ఒప్పందం చేసుకుంది. ఎవరు కొంటారులే అని కొన్ని కాపీల్నే తీసుకెళితే విషయం తెలిసి స్టోర్‌కు క్యూ కట్టారట పుతిన్‌కు అభిమానించే జపనీయులు. దాదాపు మూడున్నర లక్షల కేలెండర్లను కొనేశారట. తనకు జపాన్‌లో ఇంత క్రేజ్ ఉందని పుతిన్‌కు కూడా తెలిసి ఉండదేమో.

వింత లోకం

# బాణ పొట్టతో పార్కోర్

పార్కోర్ అంటే కాంక్రీట్ భవనాలు, మెట్లు, రోడ్లెంట స్టంట్లు చేసే ఓ రకం మార్షల్ ఆట. ఈ మధ్యే యూకే కూడా ఈ ఆటను అధికారికంగా గుర్తించేసింది. ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలతో ఒక ఇంటి మీది నుంచి మరో ఇంటి పైకి గిరికీలు తిరుగుతూ దూకేస్తుంటారు. మెట్ల రెయిలింగ్ మీద సర్రున ఒంటి కాలితో జారుతుంటారు. లిఫ్ట్ కన్నా వేగంగా అంతస్తుల కిందకు వచ్చేస్తుంటారు. చిన్న చిన్న ఖాళీల్లోంచి గిర్రున పల్టీలూ కొడుతూ బయట పడతారు.



ఈ పార్కోర్ ఆట ఆడాలంటే గట్స్‌తో పాటు ఫిజిక్ కూడా గట్టిగానే ఉండాలి. అయితే దీన్ని సెబాస్టియన్ చార్రాన్ అనే ఓ స్థూలకాయుడు ఇట్టే ఆడేస్తున్నాడు. అందుకే కుంగ్ ఫూ పాండా అని పేరొచ్చింది. పదేళ్ల కిందటే పార్కోర్‌ను సాధన చేయడం మొదలెట్టాడు సెబాస్టియన్. అప్పట్లో రివటలా ఉండేవాడు కానీ మధ్యలో స్కీజోఫ్రీనియా సమస్య వచ్చింది. దానికి మందులు వాడటంతో అమాంతం లావైపోయాడు. ఇక తనకిష్టమైన ఆట ఆడలేనేమో అని బాధ పడకుండా తన భారీ కాయంతో చిన్న చిన్న స్టంట్లు తిప్పేశాడు. అలా అలా ఇప్పుడో పార్కోర్ ప్రొఫెషనల్‌లా పెద్ద పెద్ద విన్యాసాలే చేస్తూ అందరి మతులు పోగొడుతున్నాడు.

# అకౌంట్ కోసం

ఫేస్‌బుక్ అకౌంట్ ఒక్కసారిగా మాయమైతే ప్రపంచమే తలకిందులైపోతుందనుకునే బ్యాచ్‌కి ఈ అమ్మాయిని యువరాణిని చేసేయాలి. ఎందుకంటే తొలగింపబడిన తన పాత అకౌంట్ కోసం ఏకంగా ఈ అమ్మాయి అమెరికాలోని ఫేస్‌బుక్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిపోయింది. అది కూడా బెల్జియం నుంచి ఫ్లైట్ ఎక్కేసి. యూరప్ నుంచి అమెరికా వరకు వెళ్లి మరీ అకౌంట్ సంగతి కనుక్కోవాల్సినంత పిచ్చేంటా అనుకుంటున్నారా. ఈ అమ్మాయి పేరు జమిలియా బైదూ. ఈ పేరు వింటేనే బెల్జియంలో సామాజిక మాధ్యమ జీవులకు ప్రాణం లేచొస్తుంది. ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల్లో తన వీడియోలతో మాంచి పాపులర్ అయిపోయింది. ఇక్కడ సంగీత పోటీ కార్యక్రమాల్లానే అక్కడి 'ది వాయిస్' ప్రోగ్రామ్‌లో స్టార్‌లా వెలిగిన బైదూ చివరి వరకు వెళ్లలేకపోయింది. చేసేది లేక సామాజిక మాధ్యమాల్లో తన గళం విప్పేది. కేవలం పాటలే కాదు తన సొంత జీవితానికి చెందిన కొన్ని వీడియోల్ని కూడా అభిమానులతో పంచుకునేది. అంతే తెగ ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఇంతలో ఎవరో ఆకతాయిలు రకరకాలుగా ఆ అమ్మాయి అకౌంట్‌పై దాడి చేయడం మొదలెట్టారు. బ్లాక్ పెట్టారేమో ఏమో ఏకంగా అకౌంటే గల్లంతయ్యింది. అంతే అభిమానులతో తనకున్న ఏకైక లింకు తెగిపోవడంతో చాలా సార్లు ఈమెయిళ్లు పంపింది. ఎటువంటి పురోగతి లేకపోవడంతో ఫ్లైట్ ఎక్కేసింది. ఇంకా నయ్యం జుకెర్‌బర్గ్ ఇంటి గోడ దూకి మరీ అడగలేదు.





# తలకిందులు జీవితాలు

**తాలిబన్లు వదిలెళ్లినా ఇంకా సమాజంలో పురుషాధిక్య పంజా కింద నలిగిపోతూనే ఉంది ఆఫ్ఘన్ మహిళ. మహిళలకు ప్రపంచంలోనే ప్రమాదకరమైన దేశంగా ఆఫ్ఘనిస్తాన్‌కు పేరు. చాలా ప్రాంతాల్లో మహిళ పిల్లల్ని కనే మిషన్. ఇంటి పనులు చేసే సేవకి. మగవాడికి బానిసే అన్న కోణమే కనిపిస్తుంది. అక్కడ ఆడపిల్ల పెద్దగా నవ్వకూడదు.. మాట్లాడకూడదు. ఇక నలుగురిలో కలివిడిగా తిరిగితే పెద్ద తప్పే. వీధుల్లో ఆడపిల్ల అర్ధరాత్రే కాదు పట్ట పగలు కూడా తిరగడం కష్టమే. అంతలా స్త్రీని బంధీ చేసిన సమాజంలో ఆడపిల్ల అబ్బాయిలా స్వేచ్ఛగా తిరుగుతుందా..! తీవ్ర లింగ వివక్ష ఉన్న ఆఫ్ఘన్‌లో ఆ అవకాశం ఉంటుందా..? ఉంటుంది కానీ షరతులు వర్తిస్తాయి. చిన్నప్పటి నుంచి అబ్బాయిలా మారువేషం వేసే పైకి స్వేచ్ఛలా కనిపించే ఈ తరహా జీవితాల్ని బచాపోష్ అంటారు. వివక్షకు మారువేషం వేసే సమాజంలో ఆఫ్ఘన్ ఆడపిల్లల తలకిందుల జీవితాలివి.**

బాగా వదులుగా చేతుల కిందకి వచ్చే షర్టు, కాళ్లకు అడ్డుపడే ప్యాంటు వేసుకుని జుట్టుని తల పాగాలోకి నెట్టుకుంటూ స్కూలు ఆవరణలో ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతోంది ఆరేళ్ల అమ్మాయి మెహ్రాన్. తన బట్టలు మురికిగా, చాలా దారుణంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవట్లేదు. ఆఫ్ఘన్‌లో ఇలా ఒక అమ్మాయి ఆరుబయట ఆడటానికి అక్కడి కట్టుబాట్లు ఒప్పుకోవు. కానీ మెహ్రాన్ విషయంలో కాదు. ఎందుకంటే ఆమె పుట్టుకతో అమ్మాయైనా మారువేషంలో అబ్బాయిగా పెరుగుతున్న బచాపోష్ అమ్మాయి. మగ సంతానం కలగకపోతే నలుగురైదుగురూ ఆడపిల్లలే ఉంటే చిన్న అమ్మాయిని కొడుకులా పెంచుకోవడం అక్కడ ఎప్పటి నుంచో ఉంది. తండ్రికి వృత్తుల్లో, పనుల్లో సాయపడేందుకే ఈ ప్రత్యేక ప్రేమ. కానీ ఇక్కడే అమ్మాయి అస్థిత్వం కోల్పోతుంది. తన సహజత్వానికి, ఇష్టాయిష్టాలకు, అభిరుచులకు భిన్నంగా పెరగాల్సి వస్తుంది. వేషంలోనే కాదు మానసికంగాను వీరిని అబ్బాయిలా మార్చే ప్రయత్నం చేస్తారు. అది కూడా ఓ వయస్సు వచ్చే వరకే. ఆ తర్వాత మళ్లీ బలవంతంగా వెనక్కు లాగేస్తారు. పెళ్లి చేసి మళ్లీ తెరమాటుకు జీవితాన్ని పంపేస్తారు. ఇంటికే బంధీని చేస్తారు. ఈ బలవంతపు మార్పు చేర్పులు అస్థిత్వ సమస్యలు మామూలు ఆడపిల్లల కన్నా ఇలా బచాపోష్‌గా పెరిగినవారిపై తీవ్ర ప్రభావం చూపి మానసిక సమస్యల్ని తెచ్చిపెడుతున్నాయి.

### రహస్య జీవనం..

మెహ్రాన్‌ది అదే కథ. నలుగురు ఆడపిల్లలున్న మెహ్రాన్ తల్లి తన చిన్న కూతురుని పుట్టుకతోనే మగబిడ్డగా పెంచాలనే ఆలోచన తట్టింది. ఆ బిడ్డకు మెహ్రాన్ అనే మగపిల్లవాడి పేరును పెట్టింది. సంప్రదాయ ఫిరాక్ ఫర్తూగ్ వస్త్రధారణని పక్కకు పెట్టి ప్యాంటు, షర్టు వేసింది. అవి ప్రత్యేకంగా కుట్టించినవేమీ కాదు. అప్పటికే పెద్దవాళ్లు వాడినవి. జుట్టు కత్తిరించేసింది. ఆ బిడ్డను బయటి ప్రపంచానికి అబ్బాయిగా పరిచయం చేసింది. నడవడిక నుంచి పనులు చేసేవరకు తీరంతా మార్చేసింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు తప్ప మరెవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వీరి బాహ్య ప్రవర్తన అంతా అబ్బాయిలాగే ఉంటుంది. ఇలాంటి మెహ్రాన్‌లు ఆ దేశంలో సందుకొకరు ఉన్నారు. వీళ్లు వయసుకు మించిన పనుల్లో, వృత్తుల్లో భారంగా జీవితాల్ని వెళ్లదీస్తుంటారు. బండ పనులన్నీ చేసినా కొన్ని వృత్తుల్లో తీరా నైపుణ్యం సాధించాక పూర్తిగా కొనసాగే అవకాశం కూడా ఉండదు. సంపాదన తండ్రికి చెందుతుంది. తమ కష్టార్జితాన్ని సొంతంగా ఖర్చు పెట్టుకునే విషయం కూడా ప్రశ్నార్థకంలో పడుతుంది.

### మళ్లీ వెనక్కు

బచాపోస్ అమ్మాయిలు యవ్వన దశకు చేరేసరికి వారి జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. తల్లిదండ్రులు వీరికి ఇష్టం లేకపోయినా బలవంతంగా అమ్మాయి దుస్తులను వేసి వెనక్కులాగేస్తారు. తిరిగి జుట్టు పెంచాలని, ఇదివరకటిలా వీధుల్లో తిరగకూడదని ఇంటికే పరిమితం కావాలని ఆంక్షలు పెడ్తారు. అప్పటి నుంచి సాంప్రదాయ ఆఫ్ఘన్ మహిళకుండే కట్టుబాట్లు అన్నీ వీరికి వర్తిస్తాయి. సంసిద్ధంగా లేకున్నా పెళ్ళికి తయారు చేసేస్తారు. అప్పటి వరకూ బయట ప్రపంచంలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆడుతూ పాడుతూ తిరుగుతున్న అమ్మాయిలను ఒక్కసారిగా కట్టుబాట్ల పేరుతో ఇంటిలో నిర్బంధించడంతో వారి పరిస్థితి తలకిందులవుతుంది. ప్రతి అమ్మాయికి జీవితంలో పెళ్ళి, పిల్లలు తప్పనిసరైనా అది బలవంతంగా ఒకేసారి మీదపడినట్టయితే. బచాపోస్ అమ్మాయిలు ఇలాంటి కట్టుబాట్ల మధ్య మసలడం రెక్కలు తెగిన పక్షి మాదిరే అవుతుంది. మనస్సులోని ప్రతి ఆలోచనను మార్చుకోవలసిన పరిస్థితి వస్తుందని ముగ్గురు బిడ్డల తల్లైన 20 ఏళ్ల బచాపోస్ అమ్మాయి మాట ఓ వార్త ద్వారా ప్రపంచానికి తెలిసింది. ఆఫ్ఘన్ మహిళల వాస్తవ పరిస్థితి 2010 వరకు బయట ప్రపంచానికి పెద్దగా తెలియదు. ఆఫ్ఘన్ మహిళలను చిన్నప్పటి నుంచి అబ్బాయిగా పెంచి ఒక్కసారి అమ్మాయిగా మార్చడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందని అంతర్జాతీయ మానవ హక్కుల ఛైర్మన్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. పురుషులతో సమానంగా చూడటమంటే ఇలా కాదు ఇది స్వేచ్ఛ, స్వాతంత్ర్యంగా కన్నా మానసిక, వ్యక్తిత్వ, అస్తిత్వ దోపిడీ కిందకే వస్తుంది. సమాన అవకాశాలు కల్పించడం వేరు ఒకరిలా మరొకర్ని మార్చేయడం వేరు. ఆఫ్ఘన్ మహిళ సగటు ఆయుర్దాయం 44 సంవత్సరాలంటేనే వారు అనుభవించే బాధలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇట్టే తెలుస్తుంది. ✱



శాన్‌ఫ్రాన్సిస్కోలో పుట్టి పెరిగిన హెర్మన్ పదేళ్ల వయసులో తన తాత పొలం పనుల్లో సాయపడేందుకు అర్జెంటీనాకి వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. అక్కడే తనకి పరిచయమైంది ఎనిమిదేళ్ల క్యాండలేరియా. కొత్త ప్రదేశంలో హెర్మన్‌కి తనే మంచి స్నేహితురాలు. తన చదువు ఉద్యోగం అన్నీ క్యాండెలిరియాను దృష్టిలో పెట్టుకునే చేశాడు. ఐటి రంగంలో స్థిరపడ్డాక తన చిన్ననాటి స్నేహితురాలు క్యాండలిరియాని వివాహం చేసుకుని ఒక సొంతిల్లు కట్టేసుకున్నాడు. అప్పుడే భార్యతో కలిసి ఒక లాంగ్ టూర్ చేయాలనుకున్నాడు. తన పొలం పనులకు వాడుతున్న 1928 నాటి గ్రాహమ్ పెయిజ్ కార్‌ను తాత బహుమతిగా ఇచ్చేశాడు. అదే కారులో అలస్కా వరకు ప్రయాణం కట్టారు. 2000 జనవరి 25న పాటాగోనియా నుంచి అలాస్కా దిశగా మొదలైన ఆ యాత్ర తర్వాత మరిన్ని దేశాల్ని చుట్టేస్తూ పదిహేడేళ్లుగా వీళ్ల ప్రయాణం కొనసాగుతూనే వుంది. సంచార జీవనంలోనే నలుగురు సంతానం కలగడంతో ఆ చిన్నారుల స్థానికత కూడా ఒక్కో దేశంతో ముడిపడి వుంది. ప్రతి దేశంలోనూ అక్కడి ప్రజలతో కలసి జీవించడం అలవాటు చేసుకున్న వీరిని 2500 పైగా కుటుంబాలు ఆదరించాయి. ఎంతో మంది మిత్రులని పోగేసుకోవడంతోపాటు వాళ్ల సలహాలు సూచనలతో 5 ఖండాల్లోని 40కి పైగా దేశాల్లో పర్యటించారు. ఓ పాత కార్‌తో ప్రపంచాన్ని చుట్టేస్తున్న హెర్మన్ కుటుంబ యాత్రని కొన్ని దేశాల్లో మీడియా ఫాలో కూడా అయ్యింది. ఆ విశేషాలన్నిటినీ 'స్పార్క్ యువర్ డ్రీమ్' పేరుతో పుస్తక రూపంలోకి తెచ్చింది క్యాండలిరియా.

### అర్జెంటినా టు అలాస్కా

విస్తారమైన అడవులు, ఎత్తైన పర్వతాలు వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలతో పాటు పర్వతాల మధ్య బైకింగ్, కయాకింగ్‌లతో పాటాగోనియా–అలాస్కా ప్రయాణం ఒక సాహస యాత్ర అనుభూతినిచ్చింది. 2004లో అర్జెంటినా నుంచి సొంత ప్రాంతానికి తిరిగొచ్చిన కొన్ని వారాలకే మరో యాత్రకి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ సారి దక్షిణ అమెరికా దిశగా ప్రయాణం మెదలైంది. అక్కడి నుండి మధ్య అమెరికా దేశాలతో పాటు కెనడాకి చేరుకున్నారు. ఆ ప్రయాణంలో ఎక్కువ రోజులు బసచేసింది ఉత్తర అమెరికాలోనే. ఇక్కడి ఆండెస్ పర్వత ప్రాంతంలో పశ్చిమంలో ఒక స్ట్రిప్ ఆకారంలో 1000 కి.మీ విస్తరించి వుంటుంది అటకామా ఎడారి. ప్రపంచం మొత్తం మీద ధృవాల వద్ద పొడిబారి ఎడారి ప్రాంతంగా పేరొందిన అటకామా క్యాండలేరియాని ఎంతగానో ఆకట్టుకుంది. ఆ ఇసుక తిన్నెల్లో సైకత శిల్పులు చేసిన ఒక పెద్ద చేయి ఆకారం వద్ద ఈ జంట దిగిన ఫొటోలు వివాహానంతరం తొలి యాత్రకి సాక్ష్యంగా నిలిచాయి.




అలాస్కా, మధ్య అమెరికా ఇలా అన్ని దేశాల్లోనూ హెర్మన్, క్యాండలేరియాలకి అక్కడ పరిచమైన స్థానికులు ఆతిథ్యం ఇవ్వడంతో పాటు గైడ్‌లా సాయపడేవారు. పగలంతా కార్లో అలా ఊరంతా చక్కర్లు కొట్టేసి అలసిన జంటకి కొన్ని సార్లు గ్రాహమ్ పెయిజ్ కార్ సేదతీర్చేది. కొన్ని సార్లు స్థానికుల ఇళ్లలో కొంత కాలం నివసించేవారు. అలా కొన్ని వేల ఇళ్లలో వీళ్లు ఆతిథ్యాన్ని

ప్రపంచం వీరిల్లు. మరి 5
2500 ఇళ్లలో నివాసము
సంచారులు వీళ్లు. మరి
భూమంతా ఓ కారులో చ
యాత్రతో మొదలైన ఈ
వివాహం తర్వాత జీవిత
తిరుగుతోంది. ఆ యాత్ర
కారులోనే కాపురం. హనీ
యాత్రలా మారిపోయిన
దేశంలోనూ సాగింది. అ
ఆసియా ఖండాల్లోని వివి
వీధిలోకన్నట్టు కారులో
జంటకి అక్కడి స్థానికులే
తమవాళ్లుగా చూసుకుం

# కార

అందుకున్నారు. కొత్త అనుభవా
పరిచయం చేసుకుంటూ ఉత్సాహ

### కొంచెం కష్టం

వీరి యాత్రలో చేదు అనుభ
ఓ ప్రాంతంలో కొత్త వారికి దూర
ప్రజలది. యాత్రికులకు కాస్త అ
కారు మొరాయించడంతో దిక్కు
కోసం ఓ పడవలో కార్‌ను తీసు
పడవ ప్రయాణంలో కార్‌ని బ్యా
ప్రయాసపడ్డారు. అర్జెంటీనాలోని
మరమ్మతులు చేయించాడు హెర
వాళ్లతో కలిసి ఒబెలిస్‌ని చేరుకు

### యాత్రలో

ఒబెలిస్ నుంచి ఉత్తర కరొలి
జంట ప్రయాణం మొదలైంది.
నిండిన క్యాండలిరియాకి కారు
కావంటూ స్నేహితులు వారించా
ఆగలేదు. డాక్టర్ల సలహాలని పా
కలగకుండా చూసుకునే వాడు
సాగిపోతున్న ప్రయాణంలో గ్రీస్
అక్కడే తేలిక కాన్పులో పంపాకి
తొలిబిడ్డ వారి యాత్రను మరో
కొత్త ఉత్సాహాన్ని అందించింది.
కార్‌లోనే. అందులోనే ప్రయాణం
ప్రత్యేక అనుభూతులుగా నిలిచా

ఖండాల్లో 40 దేశాల్లో
న్నారు. కారు
క్కడా స్థిరపడకుండా
ంట్టేస్తున్నారు. ప్రేమ
ర్జెంటీనా జంట
మొత్తం యాత్రల్లోనే
ల్లోనే పిల్లాపాప. ఆ
మూన్ నుంచి కుటుంబ
వీరి ప్రయాణం మన
ురికా, ఆస్ట్రేలియా,
ఢ దేశాల్లో ఏదో పక్క
కారుకెళ్లిపోతున్న ఈ
శ్రయం ఇస్తున్నారు.
ున్నారు.

# ు సంచారులు

ు, స్నేహాలు, అలవాట్లని
ంగా సాగిపోయేవారు.

ంచెం ఇష్టం

ాలు లేకపోలేదు. అర్జెంటీనాలో
ంగా వుండే స్వభావం అక్కడి
ాకర్యాన్ని కలిగిస్తుంది. ఇక్కడే
ోచలేదు ఈ జంటకు. రిపేరు
ళ్లాల్సి వచ్చింది. అమెజాన్ నదిలో
న్స్ చేయడానికి చాలా
బ్యూనస్ ఏరెస్‌కి చేరుకుని కార్‌కి
న్. అక్కడ పాత మిత్రులని కలిసి
్నరు.

ిద్దలు

ాలోని గ్రీన్స్ బొరొకి హెర్మన్
ప్పటికే గర్భం దాల్చి నెలలు
యాణాలు అంత మంచివి
ు. అయినా ఆ జంట యాత్ర
స్తూ భార్యకి అసౌకర్యం
ర్మన్. ప్రకృతితో మమేకమవుతూ
బొరొలో బ్రేక్‌తీసుకున్నారు.
న్మనిచ్చింది క్యాండలేరియా.
లుపు తిప్పింది. క్యాండలిరియాకి
ండతడిని సాకింది వింటేజ్
బసచేయడం వంటి వన్నీ ఒక
ు. రెండో సంతానం తెహు

అర్జెంటినా యాత్రలో జన్మించాడు. పలోమా, వెల్లాబి జననం కెనడా, ఆస్ట్రేలియా యాత్రల్లో. వీరి స్థానికత అక్కడి యాత్రలతో ముడిపడింది. కార్ రిపేరింగ్, పెయింటింగ్‌లాంటి వాటితో పిల్లల చదువులు, ఖర్చులకి హెర్మన్ డబ్బు సంపాదిస్తే, తమ టూర్‌కి అనుభవాల్ని పుస్తక రూపంలోకి తెచ్చి వాటి అమ్మకాల ద్వారా సంపాదన పెంచడంలో తోడ్పడింది క్యాండలిరియా. తల్లిదండ్రుల దగ్గరే చదువు నేర్చుకోవడంతోపాటు ఆన్‌లైన్‌లో పాఠాలు నేర్చుకునేందుకు కొన్ని దేశాల్లో అక్కడి ప్రభుత్వాలు ఆర్థిక సాయాన్ని అందించాయి. ఎత్తైన పర్వతాలు, మైళ్ల దూరం ప్రవహించే నదులు, సాగర తీరాలు, పిరమిడ్‌లు, మ్యూజియాలని సందర్శించడం ద్వారా తమ పిల్లలు ఎంతో విజ్ఞానాన్ని, వివేకాన్ని సంపాదించుకోగలుగుతున్నారని హెర్మన్ అభిప్రాయం. పిల్లల కోసం క్యాండలిరియా ఒక దశలో యాత్రలు మానుకోవాలనే నిర్ణయానికొచ్చినా ప్రకృతి నేర్పే పాఠాలకి చిన్నారులని దూరం చేయకూడదనుకున్నాడు హెర్మన్. వలాబి పుట్టిన తర్వాత హెర్మన్ కుటుంబం ఆసియా ఖండానికి చేరుకుంది. వియత్నామ్‌లో పచ్చటి పంట పొలాలు, పచ్చిక బైళ్లలో పిల్లలతో కలసి సేదతీరారు. తిరుగు ప్రయాణంలో మట్టిరోడ్డులో వింటేజ్ కార్ ఇరుక్కుపోవడంతో ఆ రోజంతా అక్కడే గడిపేయాల్సి వచ్చింది. మరుసటి రోజు  కార్‌ని బురద నుండి బైటికి తెచ్చే ప్రయత్నం చేస్తున్న ఆ కుటుంబానికి స్థానికులు సాయపడ్డా ఫలితం లేకపోయింది. ఎడ్ల సాయంతో కార్‌ని బయటికి లాగుతూ పాతరోజుల్ని గుర్తుకి తెచ్చుకున్నాడు హెర్మన్.

భారత్ ఆతిథ్యం

జపాన్, తైపేయ్, అంకోర్ కంబోడియా, లావోస్, బ్రూనై ప్రాంతాలని చుట్టొచ్చిన తర్వాత భారత్‌కి చేరుకున్నారు. వింటేజ్ కార్‌లని అభిమానించే ముంబైకర్ల మనసు దోచుకుంది 1928 గ్రాహమ్ పెయిజెన్ కారు. ఆ వింటేజ్ కార్‌ని చూసేందుకు వచ్చిన వారిలో కొందరు హెర్మన్ కుటుంబ యాత్ర గురించి తెలిసి ఆతిథ్యమిచ్చారు. ముంబై తర్వాత దేశరాజధాని నగరం ఢిల్లీకి చేరుకున్నారు. ఎర్రకోట, లోడీ గార్డెన్స్, ఇండియా గేట్, చాంద్‌నీ చౌక్ మార్కెట్‌లూ వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అధిక

జనసాంద్రత కలిగిన గజియాబాగ్ వంటి ప్రాంతాల్లో చిన్న చిన్న ఇరుకు గదుల్లో ప్రజలు నివాసముండటం వీరిని ఆశ్చర్యపరిచింది. అలాంటి ఓ ఇంట్లో  బసచేసిన హెర్మన్ కుటుంబం తమ యాత్రా పుస్తకంలో భారత్‌లో తమకి ఆతిథ్యాన్నిచ్చిన వారందరినీ పేరుపేరునా ప్రస్తావించారు.

ఇప్పటికే భూమి నుండి చంద్రుడికున్న సమాన దూరానికి ప్రయాణించిన హెర్మన్ కుటుంబం భారత్ నుండి ఆఫ్రికా, యూరప్ ఖండాల దిశగా ప్రయాణం కొనసాగుతోంది. ఆ యాత్రా వివారాలనందిస్తున్న 'స్పార్క్ యువర్ డ్రీమ్' పుస్తకాలు వేల సంఖ్యలో అమ్ముడవుతున్నాయి. ఆ కుటుంబం ఇంటి ముందుకొస్తే ఆతిథ్యమిస్తోంది ప్రపంచం. దూరంగా ఉంటే పుస్తకాలు కొని డబ్బు సర్దుతోంది.

**- అద్దేపల్లి శర్వాణి**

# తరలుతున్న శూన్యం

## మనం

దారాల హద్దులతో
గగన తలంలో గాలిపటాల్లా ' మనం'
నేలను తాకేందుకై నింగికెగురుతూ..

◆◆◆

## మళ్ళీ మళ్ళీ నీకై

ఓసారి ఓ జానెడు తీరుబాటు చేసుకోగలవా...
నా ఈ గుప్పెడు మాటల్నినీ గుండెలోకి ఒంపాలిగా మరి...
తుఫాను రాతిరి సముద్రతీరంలా
వేలకిలోమీటర్ల వేగంతో
ఆలోచనలు పరుగెడుతోంటే
అద్భుతాలు అగాధంలో దాగి
ఒక్కొక్కటిగా బయటపడ్డట్టు
నా మనసు లోతుల్లో నీ జ్ఞాపకాలు
వరుసలు వరుసలుగా వుండి
ఒక్కసారిగా తెగిన ముత్యాలహారంలోని
ముత్యాలు దొర్లి పరచుకున్నట్టు
మనోమైకంలో ప్రతి ఆలోచన్లోకి దొర్లిపోతాయి
నీలోకి నా ఏకాంతపు విత్తుల్ని విత్తేసి
అవి మోహనంగా మొలకెత్తడాన్ని చూస్తుంటే
పచ్చికపై పచ్చదనం పరుగెడుతున్నట్టు
వెలుగు విరులు వికసిస్తున్నట్టుంటుంది
ఒక జీవితకాలపు అనుభూతుల్ని
బోన్సాయిలా చేసి నా ముంగిట్లో పాతేశావ్...
ప్రతిసారి... ఆ అనుభూతుల
జడివానలో తడిసి..
మురిసి..
మళ్ళీ మళ్ళీ
నీకై కురుస్తూ నేను...

- కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

# నిన్ను నీవు గెలిచాక

ప్రేమ అజరామరం...ఆజన్మాంతం...!
ఊహలకు రెక్కలొస్తే...తమకం..తాపం...
పెళ్ళి ఊసెత్తితే తప్పదిక పరితాపం..
కళ్ళెర్రజేసే కులం...
మౌఢ్యాన్ని ఎగజిమ్మే మతం...
చివరాఖరుకు ప్రేమకథ ఖేల్‌ఖతమ్..!
చిన్ని మనసుల్ని విషతుల్యం చేస్తూ
పెద్దమనుషులు చూపే ప్రతాపం
కలలు సోలిపోయిన కనురెప్పలకి తెలుసు...!
రెప్పపాటు తప్పిదాల ఖేదం
కనుకొలకుల్లో ఇమడలేని ప్రళయభారం
స్వయంక తానికి తప్పని శోకం
గుండెగూటిని వీడిపోని ప్రణయభావం
స్వప్నించడం పరిసమాప్తమైయ్యాక
నీలోనికి నీవు పయనించాక
నిన్ను నీవు గెలిచాక...
ప్రేమంటే...
ఇప్పుడిక విడమరచి వివరించనక్కర్లేదనుకుంటా....

- ఇల్ల.ప్రసన్న లక్ష్మి
9494165632



# ఏ నెమలి అందం

తెలుసా

వైవిధ్యమే నెమలిని జాతీయ పక్షిని చేసింది. పింఛంలోని రంగులన్నీ కలసిపోయినట్టు దేశం ఉంటుంది. వాన చినుకు పడగానే పురి విప్పి నాట్యమందుకునే నెమలి వ్యవసాయ దేశానికి సింబాలికే కదా. 1963 ఫిబ్రవరి 1న జాతీయ పక్షిగా నెమలిని ప్రకటించి 54 ఏళ్లవుతోంది. అర్ధ శతాబ్దంలో దేశంలో నెమలుల సంచారం అక్కడక్కడే... అప్పుడప్పుడే. ఆ నెమలి గురించి ఈ విషయాలు మీకు తెలుసా?

- నెమలికి పుట్టుకతో ఈకలు ఉండవు. రెండేళ్ల వయస్సు నుంచి ఏర్పడి నాలుగేళ్లకు పూర్తిగా వృద్ధి చెందుతాయి.
- పుట్టినపుడు మగవి, ఆడవి ఒకేలా ఉంటాయి. ఆ తర్వాత 6 నెలలకు కానీ రంగు మారి వీటి తేడాల్ని తల్లి గుర్తించగలదు.
- నెమలి పురి మనిషంత ఎత్తుకు కూడా పెరుగుతుంది. దాదాపు ఆరు అడుగుల పొడవుండే తోక భాగం దాని శరీరంలో 60 శాతం ఉంటుంది.
- నెమలి పింఛాల్ని సేకరించేందుకు వాటిని చంపరు. ఏడాదికోమారు అవి వాటి పాత ఈకల్ని విడిచేస్తాయి.
- నెమలి తోకకుండే ఈకలు కంటి ఆకారంలో ఉంటాయి. అందుకే పింఛాన్ని నెమలి కన్ను (oscellus) అని కూడా అంటారు.

- అడవుల్లో నెమలి జీవిత కాలం 20 ఏళ్లు ఉంటుంది.
- మొఘల్ చక్రవర్తి షాజహాన్ నెమలి ఆకారంలోనున్న సింహాసనాన్ని చేయించుకున్నాడు.
- ఎగిరే పక్షులలో అతి పెద్ద పక్షి నెమలి. 8 నుంచి 13 పౌండ్ల బరువున్నా ఈ పక్షి ఎగరగలదు కూడా.
- సాధారణంగా పురి విప్పి నాట్యం చేసేవి ఆడవి అని అనుకుంటారు కానీ మగవాటికే పురి ఉంటుంది.

- నెమళ్లు రెండు రకాలుంటాయి. ఉదాహరణకు ఇండియన్, బర్మాస్. ఆ రెండింటి మధ్య ఒక తేడా ఉంటుంది. భారతీయ నెమలి తలపై అర్ధ చంద్రాకారంలో ఒక చిన్న పిలకలాగా ఈక ఉంటుంది. అదే బర్మాస్ పక్షికైతే తలపై కోణాల శిఖగా ఉంటుంది.



- నెమలి కంఠం ముదురు నీలం రంగులో ఉంటుంది. అదో ప్రత్యేక ఆకర్షణ.
- వర్షాకాలంలో నెమలి ఆనందంతో ప్రణయ నృత్యం చేస్తుంది.
- ఆడ నెమలి మగ నెమలి కంటే చిన్నదిగా, గోధుమ రంగులో ఉంటుంది. వీటికి పొడవాటి ఈకలుండవు. మామూలు కోడిలానే కాస్త పెద్దగా అనిపిస్తుంది.



- తెల్ల నెమళ్లు కూడా ఉంటాయి. వీటిని పొరపాటున అల్బినోస్ అనుకుంటారు. కానీ ఇవి వర్ణపదార్థ కణాల్లో పలు మార్పులు చేసే లూసిజమ్ ప్రభావం వల్ల ఇలా కనిపిస్తాయి. జన్యుపరమైన మార్పులే కారణం. అల్బినో ఉన్న జంతువులకైనా, పక్షులకైనా కళ్లు ఎరుపు, గులాబీ రంగులో ఉంటాయి. కానీ తెల్ల నెమలికి మాత్రం కళ్లు వాటి సాధారణ నీలి రంగులోనే ఉంటాయి.



- నెమళ్లు స్వతహాగా పిరికిగా ఉంటాయి. అందుకే ఒంటరిగా ఎక్కడకు వెళ్లవు. మందగా 5,6 కలసి వెళ్తుంటాయి. వీటి కాళ్లు చాలా బలంగా ఉన్నందున వేగంగా పరుగెత్తగలవు.
- నెమలి పింఛాలలోని అద్భుత రంగులకు కారణం.. వాటి ఈకల మీద ఉండే స్ఫటికాల్లాంటి సన్నని పీచు పదార్థాలే. ఈ స్ఫటికాల మధ్య ఉండే ఖాళీల తేడాల వల్లే వేర్వేరు రంగులు మారుతుంటాయి. వీటి గుండా కాంతి ప్రసరించి పరావర్తనం చెంది ఇంద్ర ధనస్సు మాదిరి రకరకాల రంగుల్లో కనిపిస్తుంది.

- ప్రపంచంలో 3 వేర్వేరు ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఇవే ఇతర ప్రాంతాలకు తిరుగుతుం టాయి. భారత్, శ్రీలంక నుంచి భారతీయ నెమళ్లు మయన్మార్, జావా నుంచి పచ్చ నెమళ్లు, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నుంచి ఆఫ్రికన్ నెమళ్లు వస్తాయి. కాంగో నెమళ్లకు మాత్రం పురి ఉండదు.
- నెమలి అరుపులు భీకరంగా ఉంటాయి. ఒక్కోసారి పులి గాండ్రింపులనిపిస్తాయి. 11 రకాల ధ్వనులను అవి చేస్తాయి.
- నెమళ్లు శాకాహారాన్ని, మాంసాహారాన్ని తింటాయి. పూలు, పూల రెక్కలు, విత్తనం మొలకలు, పండ్లు, బెర్రీలు, పువ్వులు, ధాన్యాలు, కీటకాలు, చిన్న క్షీరదాలు, ఉభయచరాలు, సరీసృపాలు విషసర్పాలతో సహా అనేక రకాలు తింటాయి.

★

# పరాధీనం

పి.ఎల్.ఎన్.మంగారత్నం
9701426788

కథ

తెల్లవారింది. ఉదయ భాస్కరుడి లేత కిరణాలు భూమి మీద పరచుకుని, లోకానికి వెలుతురుని, వెచ్చదనాన్ని అందిస్తున్నాయి. పెరటిలోని జామచెట్టు మీదకి చిలుకలు వచ్చి చేరినట్లు ఉన్నాయి. క్రీం..చ్ మంటూ గోలగోలగా ఒకటే అరుపులు. చిలకలు ఆకుపచ్చని రంగుతో చూడడానికి ఎంత బాగుంటాయో! వాటి అరుపులు అంత కర్ణకఠోరం. ఆ అరుపులకే మెలకువ వచ్చింది భువనేశ్వరికి.

రాత్రంతా నిద్ర పట్టకపోవడంతో.. తెల్లవారినా ఇంకా మంచం మీదే ఉంది. వంటగదిలోంచి గిన్నెల చప్పుడు. పిల్లలు లేచినట్లున్నారు అనుకుంటూ.. బలవంతంగా లేచింది. అంతలో గుండె పట్టేసినట్లు అయ్యి అలాగే కూర్చుంది కాస్సేపు. రాత్రి జరిగిన సంఘటన మనసులో మెదిలి.. బాధ సుళ్ళు తిరిగింది.

తల్లి నిద్ర లేవడం చూసిన పెద్ద కూతురు పార్వతి వచ్చి "అమ్మా! లేచావా.. ముఖం కడుక్కుంటే కాఫీ ఇస్తాను" చెప్పింది. తల్లి చాలా నీరసంగా కనిపించింది. కాఫీ త్రాగి కూడా అలాగే మంచానికి అతుక్కుపోయింది భువనేశ్వరి గుండెనొప్పి వస్తుంటే. రెండో కూతురు రాజశ్రీ వచ్చి, టాబ్లెట్లు అందించి" పడుకో! నీకు తగ్గితేనే కాలేజీకి వెళతాం లేకపోతే లేదు ఈరోజుకి. వంట చేసేస్తున్నాంలే. గోంగూర పప్పు.. అదొక్కటే చేస్తున్నాం. కుక్కర్లో పెట్టేస్తుంది అక్క. నాన్నగారికి క్యారేజీ పెట్టాలి కదా. తమ్ముళ్ళూ ఇప్పుడిప్పుడే మెల్లగా నిద్ర లేస్తున్నారు" చెప్పింది.

"అప్పటికి తగ్గుతుందిలే. మీరూ తయారవ్వండి" నీరసంగానే చెప్పింది భువనేశ్వరి.

◆◆◆

కొద్దిసేపు విశ్రాంతి తరువాత భువనేశ్వరిలో.. ఓపిక రావడంతో పిల్లలంతా స్కూళ్ళకి, కాలేజీలకు వెళ్ళిపోయారు. ఈ కష్టానికి కారకుడైన భర్త రామబ్రహ్మం ముందే వెళ్ళిపోయాడు. పిల్లలు చిందరవందరగా వదిలేసిన వంటగది సర్దుకుని విశ్రాంతిగా కూర్చుంది.

కళ్ళ ముందు ఉన్న కేలండరు పాత పేజీతోనే ఉంది. కొత్త నెల వచ్చి రెండు రోజులు గడుస్తున్నా.. ఎవరూ మార్చలేదు. లేచి వెళ్లి పేజీ మారుస్తుంటే.. కొత్త పేజీలో కనిపించింది ఓ స్లోగన్ 'కొంచెం చిరునవ్వు నవ్వి చూడు.. నీకు ప్రపంచం నవ్వుతూ కనబడుతుంది' అని. మళ్ళీ మళ్ళీ చదివింది.

అలా చదివినందుకే పెదవులపై అసంకల్పితంగా చిరునవ్వు తొణికిసలాడి.. మనసు తేలికపడి హాయిగా అనిపించింది.. ఈ క్షణం ఇలాగే నిలచిపోతే, ఎంత బాగుంటుంది అనుకుంటూ.. ఆ హాయిని అనుభవిస్తుండగానే.. మళ్ళీ ముందు రాత్రి సంఘటన గుర్తుకు వచ్చి, కళ్ళలో నీళ్ళు తిరిగాయి. దేవుడు



తన నుదుట సంతోష పడే గీత రాయలేదని కళ్ళు వత్తుకుంది.

తెల్లవారితే బ్రతుకు భయం. "మంచి సంబంధం.. అబ్బాయి ఉద్యోగంలో ఉన్నాడు. పిల్ల సుఖపడుతుందని" చేసారు.

కొత్తలో బాగానే ఉండేవాడు. కానీ, రోజులు గడిచి అనుభవం గడించుకునే కొద్దీ, భర్త దృష్టిలో తనో చదువులేని మొద్దుగా, పరిస్థితుల్ని అర్థం చేసుకోలేని పల్లెటూరి దానిలా తయారయ్యింది. అలా అని అస్సలు చదువుకోలేదా! అంటే అదీ లేదు. అయిదవ తరగతి పాసైంది. ఆపైన ఊరిలో స్కూల్లేదు. వార పత్రికలు చదవగలదు.

ఆ రోజుల్లో తమ ఊరి ఆడపిల్లలందరూ అంతవరకే చదువుకున్నారు. తనూ అంతే. అయితే వాళ్లందరికీ పొలం పనులు చేసుకునే వాళ్ళే దొరికారు. తనకి మాత్రం ఉద్యోగస్తుడికిచ్చి చేసారు. తల్లిగారికి వెసులుబాటు ఉండడంతో. అపుడు అది తన అదృష్టం అని అనుకున్నా, అదే తన ప్రారబ్ధం అనుకుంటుంది ఈరోజున. కూలి పనులు చేసుకుంటున్నా తన స్నేహితులు ఉన్నదే తిని, హాయిగా బ్రతుకుతున్నారు. తనకి భోజనానికి ఇబ్బంది లేకపోయినా.. అను నిత్యం భర్త దాష్టికానికి.. గృహహింసకు బలవుతుంది.

భర్త రామబ్రహ్మానికి అతిశయం ఎక్కువ. ఆఫీసుకి హెడ్ క్లర్క్ హోదాలో ఉన్నందుకు క్రింది ఉద్యోగులు అణిగి మణిగి.. గడగడలాడుతూ ఉన్నట్లు.. ఇంట్లో భార్య ఉండడం లేదని.. పిల్లలకి అలాంటి గౌరవం అబ్బలేదని అనుకునేవాడు.

పిల్లలకి చనువిస్తే క్రమశిక్షణ లేకుండా పోతారని కట్టడిగా ముఖాన్న గంటు పెట్టుకున్నట్లు ఉండేవాడు. కోపం ఎక్కువ. అసలు రామబ్రహ్మానికి 'కోపం రాని'.. విషయమంటూ ఏదీ లేదు. ఎందుకులే అని అన్నిటికీ సర్దుకుపోతుంది. జీవితం అంటేనే, సర్దుకుపోవడం, సరిపెట్టుకోవడమే కదా! అలా అని ఎన్నాళ్ళు ఓపిక పట్టాలి? ఈ హింసని ఎన్నాళ్ళు భరించాలి. తను మాత్రం మనిషి కదా! గదిలో పెట్టి కొడితే, పిల్లయినా పులిలా మారుతుందట.

తండ్రి ఎప్పుడో చిన్నప్పుడే చనిపోయాడు. తన కష్టం అమ్మకి చెప్పి ప్రయోజనం ఏమిటి? ఒంటరి ఆడది. అల్లుడి ముందు నిలబడి మాట్లాడలేదు. తననే సమాధానపరచి.. నాలుగు హితవు మాటలు మాట్లాడి వెళ్ళిపోతుంది. తమ్ముడైతే అడగగలడు. ఎంతైనా చదువుకున్న వాడు.

తమ్ముడూ! "నేను ఈ నరకాన్ని భరించలేక పోతున్నానురా! మీ బావ సంగతి తెలిసినదే. అయినా అయిన దానికి కాని దానికి గొడవ పెడుతున్నారు. ఏమన్నా అంటే మీద పడుతు న్నాడు. ఇంత మంది పిల్లలు పుట్టుకొచ్చి, ఇన్నేళ్ళు సంసారం చేసినా మనిషిని అర్థం చేసుకోలేకపో తున్నాను. మొన్న మన ఊరి నుంచి... కాలువ అవతల ఉండే, భూపతిరావు అన్నయ్య వచ్చాడు. ఎన్నో సంవత్సరాలకి ఇంటికి వచ్చాడు కదా అని

భోజనం చేసి వెళ్ళాలని పట్టుపట్టాను. అదే నా తప్పవుతుందని... నాకు అప్పుడు తెలీలేదు... మీ బావ ఆఫీసుకి వెళ్ళే టైముకి ఇద్దరికీ కలిపి ఒకేసారి వడ్డించాను. రాకరాక ఇంటికొచ్చిన అన్నయ్యకు ఓ పూట భోజనం పెట్టినందుకు నేను సంతోష పడుతుంటే.. నివురుగప్పిన నిప్పులా సాయంత్రం ఆఫీసు నుంచి ఎంత గొడవ పెట్టాలో అంతా గొడవపెట్టాడు. ఎన్ని మాటలు అనాలో అవన్నీ అన్నాడు. మట్టి పిసుక్కుంటూ, కూలిపని చేసుకునేవాడిని, నా 'పక్కన' కూర్చోబెట్టి భోజనం పెడతావా! నీకు మొగుడంటే విలువా, గౌరవం లేకుండా పోయాయి.. అంటూ నానా రభస చేసాడు. వాళ్ళ అన్నదమ్ములూ, పినతండ్రులూ పొలం పనులూ, కూలిపనులూ చేసుకోకుండానే బతికేస్తున్నారా! వాళ్ల ముందు.. మన పెదనాన్నగారి అబ్బాయి.. భూపతి అన్నయ్య మాత్రం కూలివాడై పోయాడా! అదే అడిగానని...చెయ్యి చేసుకున్నాడు. ఇంత వయసొచ్చి పిల్లల ముందు దెబ్బలు తినాల్సిన బతుకైపోయింది. అందుకే ఒకసారి వచ్చి వెళ్ళు. నా తరపున మాట్లాడే వాళ్లు లేక.. ఆయన ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నాడు. లేకపోతే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను" అంటూ రాసిన ఉత్తరాన్ని ఆ సాయంత్రం పార్వతి చేతికిచ్చి "మామయ్య అడ్రసు రాసి, పోస్టు చెయ్యి" అంది."నాన్నకు తెలిస్తే గొడవ అవుతుంది" చెప్పింది భయంగా. "అయినా ఫర్వాలేదు. ఇంతకు మించి ఏమవుతుంది? ఇప్పటికే చుట్టుపక్కల వాళ్ళ కళ్ళన్నీ మన ఇంటి మీదే ఉన్నాయి. పక్క ఇంటి వాళ్ళ ముందు తల ఎత్తుకోలేకపోతున్నాను. అందరిలాంటి బతుకు కాదా! నాది? నేను అంత కాని పనులు ఏం చేస్తున్నాను. నాలోనూ చీమూ నెత్తురూ ఉన్నాయమ్మా! ఇంకా భరించగలిగే ఓపిక నాకు లేదు. రేపు కాలేజీకి వెళ్ళేటప్పుడు పోస్టు చెయ్యి" చెప్పింది కన్నీళ్ళతో.

అయిదారు రోజుల తరువాత.. వారం వర్షం లేకుండా.. ఉరుము లేని పిడుగులా గుడివాడ నుంచి ఊడిపడిన బావమరిదిని చూసి, విషయం కొంత గ్రహించాడు రామబ్రహ్మం.

ఆ రాత్రి.. విషయం కదలేసాడు వివేకానంద "ఏమిటి? బావా! అక్క ఎందుకు బాధపడుతుంది? అస్తమానం ఏదో! అంటున్నావట. ఏమిటి. మా అక్క చేసిన తప్పు" అని.తనంటే అగ్గగ్గలాడే బావమరిది.. అలా అడిగేసరికి తల కొట్టేసినట్లయ్యింది రామబ్రహ్మానికి. ఒకప్పుడు.. తను డైలీ వేజెస్లో ఉద్యోగం ఇప్పిస్తే, ఈ రోజు ఉద్యోగంలో ఉన్న బావమరిది అంత సాహసిస్తాడని అనుకోలేదు.ఊహించని పరిస్థితికి.. రెండు నిముషాల మౌనం తరువాత మాటలు కూడబలుక్కుంటూ "మీ అక్కకి సుఖం ఎక్కువైపోయి.. మొగుడంటే లెక్క లేకుండా పోయింది. గౌరవం, విలువలు అసలే లేవు. అందుకే.. దారిన పోయేవాడిని నా పక్కన కూర్చోబెట్టి, అన్నం పెట్టింది. ఇంట్లోనే నాకో విలువా, మర్యాద లేకపోతే.. బయటివాడు ఎవడు గౌరవిస్తాడు.. ఎందుకు గౌరవిస్తాడు? ఇక ఎందుకైనా మీ ఊరికి వస్తే.. అక్కడ నా వైపు చూసే వాడుంటాడా! ఇప్పుడు. ఇలాంటి దాన్ని చేసుకున్నందుకు పిల్లలు కూడా నన్ను లెక్క చెయ్యడం లేదు. దాని అండ చూసుకునే, పెద్దపిల్ల పార్వతి నన్నెదిరిస్తుంది" అంటూ కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేసుకున్నాడు. "అయితే మాత్రం విషయం అర్థం అయ్యేలా చెప్పుకోవాలిగాని, చెయ్యి చేసుకోవడం ఏమిటి? పెళ్ళయిన ఇరవై ఏళ్ళకి.. నలుగురు పిల్లలు పుట్టుకొచ్చిన తరువాత కూడా గొడవలేమిటి? ఒకళ్ళకి చెప్పాల్సిన వాడివి నువ్వే ఇలా తయారయితే ఎలా? కాస్సేపు బావకి.. బావమరిదికి వాగ్వివాదం జరిగింది. వివేకానంద గట్టిగానే అడిగాడు. బరిలోకి దిగిన తరువాత వెనక్కి తగ్గేదేముంది. రామబ్రహ్మం అన్ని విషయాల్లోనూ భార్య తప్పుల్ని ఎత్తి చూపించాడు. భువనేశ్వరి వాటిని ఖండించగలిగే స్థితిలో లేదు. అంత నేర్పుగా, కూర్పుగా మాట్లాడే తెలివితేటలు అస్సలు లేవు.. కన్నీళ్ళు పెట్టుకోవడం తప్ప."గుండె నొప్పి మనిషినని కూడా చూడరురా! అలా బాధపడుతూనే ఇంటిని చక్కబెట్టుకుని వస్తున్నా, అస్తమానం తన ధోరణి తనదే. రాచి రంపాన్న పెట్టేస్తున్నారు. నా జీవితం.. సంతోషానికి నోచుకోలేదురా" దు:ఖిస్తూనే చెప్పింది.అక్కని ఓదారుస్తూనే, రామబ్రహ్మంతో " అక్క చాలా డిప్రెషన్లో ఉంది. కొద్ది రోజులు మా ఇంటికి తీసుకు వెళ్ళి... కాస్త ఆరోగ్యం కుదుటపడిన తరువాత తీసుకువస్తాను" చెప్పాడు. బావ అంగీకారం కోసం చూడకుండానే.. మరునాడు ఉదయం, భువనేశ్వరిని తీసుకుని బయలుదేరాడు వివేకానంద.పిల్లలెవ్వరూ కాదనలేదు. 'అమ్మ కొద్ది రోజులు మామయ్య ఇంటిలోనైనా సుఖంగా ఉంటే చాలనుకున్నారు.

భువనేశ్వరి అటు వెళ్ళగానే... ఊరిలోనే, నరసన్న నగర్లో ఉండే, రామబ్రహ్మం చెల్లెలు అనుపల్లవి...అన్నయ్యకు వండిపెట్టడం కోసం అన్నట్లు ఇద్దరు పిల్లలతో సహా వచ్చి చేరింది. భార్య ఎక్కడ ఉంటే భర్త రమణమూర్తి అక్కడే.

అనుపల్లవికి అన్నగారింటికి వచ్చిన ఉద్దేశం వేరు. వదిన ఎలాగూ లేదు. పెళ్ళప్పుడు అన్నయ్య రమణమూర్తికి ఉద్యోగం వేయిస్తానన్నాడు. అయితే వేయించింది డైలీ వేజస్ పోస్టు. ఎప్పుడు తీసేస్తారో తెలీదు. ఎన్నాళ్ళు చేస్తే, పర్మనెంటు అవుతుందో తెలీదు. నాలుగు రోజులు ఇక్కడుంటే ఖర్చులు కలిసి వస్తాయి. ఓ రోజు డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన రమణమూర్తి...భార్య చేతిలో బట్టలు ఉతికే రిన్ సబ్బు బిళ్ళని పెడుతూ షర్టు కాలరుకి మురికి పోవడం లేదు. బాగా రుద్దుతావని, తీసుకొచ్చాను" చెప్పాడు."ఏం ఎందుకు కొన్నావు. డబ్బులెక్కువ అయిపోయినయ్యా" "ఇంట్లో అయిపోయిందిగా"

"అయినా. సరే! ఇక్కడికి వచ్చి మన డబ్బులు ఖర్చు పెట్టుకోవాల్సిన పనిలేదు. ఇంకోసారి కొనకు".

మేనత్త మాటలు రామబ్రహ్మం చెవిన వేసింది రాజశ్రీ. ఆ పిల్లకే రామబ్రహ్మం దగ్గర చనువెక్కువ. మిగిలిన పిల్లలు పవన్ సూర్య, చంద్రతేజ బాగా చిన్న వాళ్ళు.

రామబ్రహ్మం కూడా పరిస్థితులు అర్థం చేసుకుంటున్నాడు. భార్య ఉండగా, ఇంటి ఖర్చు అదుపులో ఉండేది. ఒక్క తన భార్య లేనందుకు... మరో కుటుంబ భారం తోడయ్యింది. మొన్ననే.. చేతి ఖర్చులకి లేక, ఆఫీసు అటెండరు దగ్గర మూడు రూపాయల వడ్డీకి అయిదు వందలు అప్పు చేయవలసి వచ్చింది.

మొదట్లో అనుపల్లవి మేనకోడళ్ళకి ఇంటి పనుల్లో సహాయం చేసినా.. తరువాత తరువాత బద్ధకించేయ్యడంతో.. ఉదయం సాయంత్రం ఆడపిల్లలకి, వంట పని మీద పడి, పుస్తకాలు ముట్టే వీలు లేకపోయింది. దీనికంతటికి మూల కారణం 'అది' కసిగా దగ్గరలేని భార్యని, మనసులోనే తిట్టుకున్నాడు. ఆరోజు.. తెల్లవారి నిద్ర లేస్తూనే, పార్వతిని పిలిచి "అర్జంటుగా మీ అమ్మని రమ్మని ఫోన్ చెయ్యి ఈ రోజు" చెప్పాడు కంగారుగా ఎవ్వరి మాట ఎలా ఉన్నా పెద్దకూతురికి ఓ పిసర జడుస్తాడు రామబ్రహ్మం.

నెలరోజుల తరువాత తిరిగి ఇంటికొచ్చింది భువనేశ్వరి. అదే రోజున వెళ్ళిపోయింది అనుపల్లవి. ఈసారి ఇంటికి వచ్చిన వివేకానందుని... పట్టించుకోలేదు రామబ్రహ్మం. బావ సంగతి తెలుసు కాబట్టి, సరిపుచ్చుకున్నాడు. ఆడపిల్లని ఇచ్చుకున్న వాళ్ళు అంతకు మించి ఏం చెయ్యగలరు. అది మొదలు బావమరిది పేరెత్తితేనే మండిపడేవాడు.

**రెండేళ్ళ తరువాత..**

ఆ ఇంట్లో జరిగిన మొట్టమొదటి శుభకార్యం.. పెద్దకూతురు పార్వతి పెళ్ళి. అందరినీ పిలిచి, బావమరిదిని వదిలెయ్యడంతో "మీరు వెళ్ళి పిలవకపోయినా.. మా తమ్ముడికి శుభలేఖ పంపండి చాలు" వేడుకుంది భువనేశ్వరి. "నేను ఉద్యోగం ఇప్పిస్తే.. ఉద్యోగంలోకి వచ్చిన వాడు, పెద్దంతరం, చిన్నంతరం లేకుండా నన్ను ఎదిరిస్తాడా! కండకావరం పెరిగిపోయి, ఎంత మాట పడితే అంత మాట అనేస్తాడా! ఈ ఇంట్లో 'ఆ' పేరు కూడా వినబడడానికి వీల్లేదు" చెప్పాడు. కలుపుకోవడానికి బావమరిదేం తన వైపు వాడుకాదు. కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడ్డట్టయ్యింది భువనేశ్వరికి. ఒక్కగానొక్క తమ్ముడ్ని మళ్ళీ చూసుకునే వీలులేకపోయింది. అలా

శాశ్వతంగా దూరం అయిపోయారు అక్కాతమ్ముళ్లు.

మేనకోడలు పెళ్లి పేరుతో.. తన శ్రతువు' వివేకానంద మళ్ళీ తనింటికి రానందుకు.. మనసులోనే అనందపడ్డాడు రామబ్రహ్మాం. భార్య మౌన రోదన తాలూకూ ఆనందం అది. ఆ ఆనందం చిరు మందహాసంగా.. పెదాల మీద లాస్యం చేసింది చాలాళ్లు.నడి వయస్సు వచ్చేసరికి భువనేశ్వరి జీవతంలో ఎన్నో ఆరోగ్య సమస్యలు.. గుండెనొప్పితో పాటు, బి.పి, షుగరు చుట్టుముట్టాయి. రోజు వచ్చే సరికి పది రకాల మాత్రలు మింగేది.కాలక్రమంలో పిల్లలందరూ పెళ్ళిళ్ళు చేసుకుని, ఉద్యోగాలు చూసుకుని, ఎక్కడి వారు అక్కడికి వెళ్ళిపోగా లంకంత ఇంటిలో వృద్ధాప్యంతో భువనేశ్వరి.. రామబ్రహ్మాం మిగిలిపోయారు. రిటైరు అయిపోయి, డెబ్బయి ఏళ్ల వయసులో కూడా రామబ్రహ్మాం పట్టు సడలలేదు. అర్థం పర్థం లేని వాదనలతో రోజు గడిచేది.

అలాంటి క్రమంలోనే గుండెపోటుతో భువనేశ్వరి ఓ తెల్లవారుజామున కన్ను మూసింది. 'అమ్మ చనిపోయి సుఖపడింది' అనుకుంది పార్వతీ.

భార్య పోయిన తరువాత కొడుకులు పవన్ సూర్య, చంద్రతేజ తండ్రిని తమతో తీసుకెళ్ళారు. ఇంటిని అమ్మేసే ఆలోచనతో. పవన్ సూర్య నర్సీపట్నంలో ఉంటే, చంద్రతేజ పాడేరులో ఉండేవాడు. ఒక్కొక్కళ్ళ దగ్గర వంతుల వారిగా ఉంటున్నాడు. కూతుళ్ళ ఇంటికి వెళ్ళినా చుట్టపు చూపుగా వెళ్లి వచ్చేసేవాడు.

తనుండగా ఇల్లు అమ్మడం రామబ్రహ్మానికి ఇష్టం లేదు. ఇన్నాళ్ళూ సంపాదించుకుని అవసానదశలో ఇల్లు కూడా లేకపోతే, తను దిక్కులేని, వాడైపోతాడన్న భయం. కోడళ్ళు ఇద్దరూ ఇద్దరే ఒకళ్ళని మించిన వాళ్ళు మరొకళ్ళు. మామగార్ని చూసే విషయంలో ఎవరి ఎత్తులు వాళ్ళవి. అప్పుడనిపిస్తుంది భువనేశ్వరిని కాస్త జాగ్రత్తగా చూస్తే మరి కొద్ది రోజులు బతికేది అని.

నర్సీపట్నంలో ఉండగా ఓ ఫోన్ కాల్ "మామ్యయ్యగారూ! ఆరాద్యని మాట్లాడుతున్నాను" అంటూ.

"ఆరాధ్యా! ఆరాధ్య ఎవరమ్మా" అడిగాడు రామబ్రహ్మాం.

"వివేకానందగారి అమ్మాయిని మామయ్యా. చిన్న వదిన్ని అడిగితే, మీ నెంబరు ఇచ్చింది. మా నాన్నగారు.. నాలుగు రోజుల.. కిందట కాలం చేసారు" చెప్పింది.

"అయ్యో! అలాగా" విచారం వ్యక్తం చేసాడు. ఫోనులో ఎదుటి వాళ్లు కనిపించరు గాని, అలా కనిపిస్తే, అసంకల్పితంగా రామబ్రహ్మాం పెదాలపై కదలాడే ఆనంద వీచిక ఆరాధ్యకి కనిపించి ఉండేది."పెదకర్మ.. వచ్చే సోమవారం పదహారో తేదీన.. వీలైతే వస్తారని"

"నేనెక్కడికి వస్తానమ్మా. పెద్దవాడినైపోయాను. నేనెక్కడికి రాలేను""పోనీ, బావలైనా"

"వాళ్ళకి మాత్రం సెలవులు ఎక్కడ దొరుకుతాయి. ఉద్యోగాలు కదా" చెప్పాడు. రామబ్రహ్మానికి.. వివేకానంద.. చనిపోయిన వార్త చాలా ఆనందాన్ని కలిగించింది. భార్య చనిపోయినప్పుడు తన ఇంటి నుంచి కబురు చెప్పలేదు. ఇప్పుడు బావమరిది చావుకి చెబితే మాత్రం తను వెళిపోతాడా!

అయినా సరే. తనకు విషయం తెలిసింది. తన్నేదిరించిన... బావమరిది, తన శత్రువు చనిపోయాడు. ఏదో అవ్యక్త ఆనందం పెదాల మీదకు జారి.. చిరునవ్వుగా నిలచి, మనసు ఆనందపడుతున్న సమయంలో...

అప్పటి వరకూ తనూ ఫోన్లో మాట్లాడుతున్న పెద్దకోడలు నందిత, తన బెడ్రూంలోంచి వస్తూ" ఫోను ఎక్కడినుంచి మాం గారూ" అడిగింది ఆరాగా. చెప్పాడు."అయ్యో! అలాగా" అంటూ తనకు తెలీని మనిషయినా.. ఓ నిముషం విచారం వ్యక్తం చేసి, ఎలాగూ ప్రయాణం ఉండదని తెలిసిందే కాబట్టి, "మాం గారూ! మన కిందింటి వాళ్ళు ఇంటికి చెదల మందు కొట్టించుకుంటున్నారు కదా! మీ బాబుని అడిగితే... మనకి కొట్టిద్దాం అన్నారు. రేపు వాళ్ళకి అయిపోతే, ఎల్లుండి మన ఇంటికి వస్తానని అన్నారు" "చెదల మందు కొడితే.. ఓ రోజు అంతా ఇల్లు మూసి ఉంచాలి. ఓ రెండు రోజులు మేమే మా తమ్ముడి ఇంట్లో సర్దుకుంటాం. ఆ రెండు రోజులూ మీ కోసం హోటల రూం తీస్తాను అన్నారు మీ బాబు"అప్పటివరకు పెదాల మీద విచ్చుకున్న చిరునవ్వు అయిపు.. లేకుండా పోవడంతో ఏం మాట్లాడాలో తెలీక అయోమయంగా చూసాడు రామబ్రహ్మాం. కోడలి తమ్ముడి ఇల్లు చాలా చిన్నది. అయినా ఓ పోలీసు కానిస్టేబుల్ ఇంటికి వెళ్ళి తన కొడుకు ఓ రాత్రి పడుకుంటాడా! పరువు తక్కువ పనులు కాకపోతే."ఇల్లుకేం? బాగానే వుంది కదా! చదలేవి" సందేహం పడ్డాడు.

"ఈ గది పర్వాలేదు. మా బాత్రూములో, మిగిలిన గదుల్లో బాగానే ఉన్నాయి. కొన్ని గుమ్మాలు కూడా తీయించాల్సి ఉంటుంది కూడా"

వాళ్ళు అంతలా నిర్ణయించేసుకుంటే.. తను కాదనగలడా.

అనుకున్న ప్రకారం హోటల్ గదిలో.. ఓ పూట ఉండేసరికే, ప్రాణం మీదకు వచ్చింది రామబ్రహ్మానికి. ఒంటరితనం అంత భయంకరమైనది ఇంకోటి లేదు. పదే పదే బావమరిది గుర్తుకు రాసాగాడు. ఎదురుగా నిలబడి.. నవ్వుతున్నట్లుగా అనిపించింది. రెండు రోజుల పాటు తను ఇక్కడ ఉంటే పిచ్చేక్కడం ఖాయం."చందూ! నేను ఇక్కడ ఒంటరిగా ఉండలే నురా! విషయం వివరించాడు ఫోన్లో. చంద్రతేజ కారు పంపించాడు పాడేరు నుంచి.

చంద్రతేజతో పాటు ఇంట్లోకి అడుగుపెట్టిన రామబ్రహ్మానికి ఆరేళ్ళ మనుమడు అఖిల్ ఎదురొచ్చాడు "తాతగారూ" అంటూ. మనుమడిని చూసి సంతోషంతో పొంగిపోయాడు."బాగున్నారా! మామయ్యగారూ" మంచినీళ్ళు అందిస్తూ పలకరించింది చిన్న కోడలు ప్రసూన. అంతసేపూ హోటల్ రూంలో గడిపిన భయంకరమైన క్షణాల్ని మర్చిపోయేలా.. మనసు సేదతీరేలా.

"మీరందరూ ఉండగా కష్టమేమిటమ్మా! బాగానే ఉన్నాను. కాకపోతే కాస్సేపు బయట ఉండాల్సి వచ్చింది. అంతే" మనస్ఫూర్తిగా చెప్పాడు రామబ్రహ్మాం. మళ్ళీ తన వాళ్లతో కలిసిన ఆనందం ప్రస్ఫుటం కనిపించింది.తన గదిలోకి వెళుతూ.. ఎదురొచ్చే భర్తకు మాత్రమే వినిపించేలా "ఆవిడగారు పొమ్మనలేక 'పొగ' పెడుతుంది. వెళ్లి ఇంకా రెండు నెల రోజులు కాలేదు. అప్పుడే పంపేసింది. ఇంటికి మనుషులు వచ్చినప్పుడే పనులు పెట్టుకోవాలా! అడిగే వాళ్ళు లేక" అని. ఎంత నెమ్మదిగా అన్నా.. విన్పించాల్సిన వాళ్ళకూ విన్పించింది. అప్పటివరకూ నవ్వుతున్న మనసు మ్రాన్పడిపోయి, చిరునవ్వు ఇగిరిపోయి, చేదు మాత్ర మింగినట్లు అయిపోయింది.జీవితం తన చేతుల్లో ఉన్నప్పుడు విద్వేషాలు, విభేదాలతో గడిచింది. భార్య పుట్టింటి వాళ్ళు.. తమ కన్నా ఉన్న వాళ్ల కాబట్టి, తనని గౌరవించడం లేదన్న భేషజం. ఆమె తరుపు వాళ్లంటే తక్కువ భావం. ఏదో తెలియని కక్ష. తన కోపమే తన శత్రువని గ్రహించలేకపోయాడు. చదువు, ఆలోచించగలిగే తెలివితేటలు ఉండి, జీవితమంతా మూర్ఖత్వంలోనే గడిచిపోయింది. గడిచిన కాలం తిరిగి రాదన్నది, ఆలస్యంగా తెలుసుకున్న వాస్తవం. ఇప్పుడు తన జీవితం తన చేతుల్లో లేదు.. పరాధీనమైపోయింది. ఆనందం కూడా అంతే. దాన్ని ఆహ్వానించే పరిస్థితిలో లేదు. ✦

# బంధాలను విశ్లేషించిన నవల

**సి.**ఎస్.రావుగా సాహితీలోకానికి పరిచయమైన చింతపెంట సన్యాసిరావు రచనల్లో ఒకటి ఈ చిరు నవల 'సౌందర్య సంగమం'. ఇది కొన్ని దశాబ్దాల కిందటే యువ మాసపత్రికలో 'సమాగమం' పేరుతో అనుబంధ నవలగా వచ్చింది. సి.ఎస్.రావు చేయి తిరిగిన రచయిత. ఎటువంటి కథాంశాన్నైనా చదువరులకు ఆసక్తి కలిగించేలా రాయడంలో ముందుంటారని ఈ నవలని చదివితే మరోసారి స్పష్టమౌతుంది. నవలలోని కథావస్తువు ఇప్పటి కాలానికి సంబంధించినది కాదు. రచయిత స్వీయ కథనంతో నవల ప్రారంభమౌతుంది. పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉన్న చంద్రగిరి అనే ఒక కోటలోకి ప్రతీ యేటా కార్తీక బహుళ ఏకాదశి నాడు హరికథాగానం చేయడానికి గోపాలందాసు అనే ఒక వృద్ధ హరికథకుడు రావడం రచయితకు ఆసక్తి కలిగిస్తుంది. ఆ విషయంపై మరిన్ని వివరాలు తెలుసుకోవాలని పురావస్తుశాఖలో పనిచేసే తన మిత్రుడిని అడుగుతాడు. అతడు ఆ హవేలీలోని ఒక గదిలో సగం కాలిపోయిన వీణను చూపించి నేపథ్యాన్ని వివరిస్తాడు. నవలలోని కథానాయిక కౌముది, జమిందారు వారసుడు చినబాబు, అప్పటికి యుక్తవయస్సులో ఉండే గోపాలందాసుల మధ్య నడిచిన సన్నివేశాలను రచయిత సమర్థవంతంగా అవిష్కరించారు. చినబాబుని మనసులో గొప్పగా ఊహించుకుని భర్తగా స్వీకరించిన కౌముది ఆ తర్వాత అతని భౌతిక స్వరూపాన్ని చూసి మ్రాన్పడిపోయిన తీరును, గోపాలందాసు పట్ల ఆకర్షితురాలౌతున్న సందర్భాలను చక్కని శైలిలో రాసారు. కౌముదికి తెలియకుండా ఆమెను, గోపాలందాసుని ఒకటి చేయాలనుకున్న చినబాబు మానసిక ఔన్నత్యాన్ని కూడా చిన్నచిన్న సంభాషణల్లో ప్రశంసనీయంగా రచయిత అందించారు. కేవలం నలభైనాలుగు పేజీలు దాటని ఈ నవలలోని కథావస్తువు పాతదైనా మనుషుల మధ్య మానసిక అనుబంధాలను ఆవిష్కరించి ఇప్పటికీ చదవ దగ్గ పుస్తకంగా నిలుస్తోంది.

\- బెందాళం క్రిష్ణారావు




**సౌందర్య సంగమం**
**(నవల)**
**రచయిత :** సి.ఎస్.రావు
**పేజీలు :** 48, ధర: 40రూ.
**ప్రతులకు :** నవచేతన, విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవతెలంగాణ బుక్‌హౌస్‌లలో

# గండికోట చరిత్ర

రాయల సీమలో ప్రముఖ చారిత్రక ప్రదేశంగా పర్యాటక కేంద్రంగా పేరొందిన ప్రాంతం గండికోట. జమ్మల మడుగు పట్టణానికి 14కి.మీ దూరంలో పెన్నానదికి కుడివైపున ఏర్పడిన పొడవైన గండిపై నిర్మించడంతో దీనికి ఆ పేరువచ్చింది. క్రీ.శ.1123 జనవరి 9వ కళ్యాణీ చాళుక్య రాజు త్రైలోక్య మల్లు సామంత రాజు కాకరాజు ఈ కోటని నిర్మించినట్లు దుర్గం కైఫియత్ ద్వారా చరిత్రకారులు గుర్తించారు. రాయల సీమలో అత్యంత విశిష్టమైన కట్టడంగా పేరొందిన గండికోటను రచయిత ఓబుల రెడ్డి మూడు నెలల పాటు అక్కడ అణువణువు పర్యటించి ఆ చరిత్ర విశేషాలని తన రచనల ద్వారా 'గండికోట' పేరుతో పుస్తకరూపంలోకి తీసుకు రావడం మంచి పరిణామం. కేవలం చారిత్రక పరిశీలనాత్మక పుస్తకంగానే కాకుండా యాత్రికులకు ఒక మంచి గైడ్ అని చెప్పొచ్చు. రచయితది సొంత జిల్లానే అయినా కాలక్రమంలో కోటపై జరిగిన దండయాత్రల కారణంగా అక్కడ ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. శిథిలమైన నిర్మాణాలు, శాసనాలు, నాణేల ఆధారాలని, ఒకప్పటి కోట నిర్మాణ నైపుణ్యతని, నాటి రాచరిక పాలనని, అప్పటి సామాజిక పరిస్థితులని, కోట నిర్మాణ నైపుణ్యతని పాఠకులకి కళ్లకుకట్టినట్టు చేయడం రచయిత అకుంఠిత దీక్షకి నిదర్శనం. చరిత్ర కేవలం పాలక వంశాలకి సంబంధించినదిగా కాకుండా అప్పటి ప్రజల సామాజిక జీవనానికి అద్దం పట్టేదిగా వుండాలి. అప్పుడే ఒకప్పటి చరిత్ర భావితరాలకీ సాధ్యశ్యమవుతుంది. ప్రఖ్యాత ఫ్రెంచ్ యాత్రికుడు, వజ్రాల వ్యాపారి టావెర్నియర్‌చే రెండవ హంపీగా అభివర్ణించబడ్డ గండికోట నిర్మాణాల్లో ఎర్రకోనేరు, రామబాణపు బురుజు, ఆయుధ కర్మాగారం, రాయలచెరువు, ఫరాబాగ్ జలపాతం, కందకాలు, అగడ్తలు, రహస్య మార్గాలు, మైలవరం, చంద్రగిరి మ్యూజియాల్లో పొందుపరిచిన శిల్పాలు, అక్కడి ఆలయాలు, పెమ్మసాని వీరుల చరిత్రపై రచయిత అందించిన సమగ్ర సమాచారం పాఠకులని గండికోటవైపు వేలుపట్టి నడిపిస్తుంది. శతాబ్దాల నాటి వలస చరిత్రలో భాగమైన గండికోట చరిత్రని మౌఖికంగా అక్కడ లభ్యమవుతున్న కథలు, మెకంజీ కైఫియత్‌లలో నమోదైన కథనాలని నిజనిర్ధారణ చేసుకొని గండికోట చరిత్ర రచనకు రచయిత పూనుకోవడం అభినందనీయం. తవ్వా ఓబుల రెడ్డి ద్వారా రచించబడిన 'కడప కథ', రాయలసీమ వైభవం' గ్రంథాలు ఇప్పటికే ఈ ప్రాంతపు సంస్కృతిని ఇతర ప్రాంతాల వారికి పరిచయంచేసేందుకు దోహదపడ్డాయి. గొప్ప పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన గండికోట చరిత్ర ప్రధాన ఘట్టాలు, స్థానిక రాజ వంశస్తుల వివరాలతోపాటు చరిత్ర ఘట్టాలని ప్రతిబింబించే చిత్రాలు, రూట్ మ్యాప్‌లతో పొందుపరిచిన ఈ పుస్తకం నేటి తరానికి గండికోట చరిత్రని మరింత దగ్గర చేస్తుంది.

\- శర్వాణి




**రచయిత :** తవ్వా ఓబుల్ రెడ్డి
**పేజీలు :**128
**వెల :**100/-
**ప్రతులకు :** విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవోదయ బుక్‌హౌస్‌లలో

**దట్టమైన అటవీ ప్రాంతంలో ఆదిమ తెగల గ్రామంలో ఓ టీ కొట్టుంటే ట్రెక్కర్‌లకు ఎంతో రిలీఫ్. అక్కడ కమ్మటి తేనీరు తాగేసి కొత్తగా ఉన్న వారి జీవన విధానాన్ని వింతగా చూసేసి వచ్చేస్తే యాత్ర అయిపోయినట్టేనా..! చిన్నతంబిదీ అలాంటి టీ కొట్టే కానీ అతడి రిలీఫ్ మరోటి. కనుమరుగవుతోన్న ముత్తువన్ తెగల గ్రామంలో టీ కొట్టు నడిపేది వారికి కాస్త అక్షర జ్ఞానం నేర్పాలని. పుస్తకం బాట పట్టాలని. అందుకే ఓ ట్రెక్కర్‌లా వెనక్కు వచ్చేయలేదు. అక్కడే ఉండిపోయి టీ కొట్టులో చిన్న గ్రంథాలయం తెరిచేశాడు. నాలుగు అక్షరం ముక్కలూ... పది ప్రపంచ విషయాలూ నేర్పేస్తున్నాడు.**

సేవ

# మారుమూల గ్రంథాలయం

దేశంలోనే తొలి గిరిజన గ్రామ పంచాయితీ ఇడమలక్కుడి. ఇది కేరళలో పశ్చిమ కనుమల్లోనే ఎత్తైన ప్రాంతమైన అనాముడి కొండ ప్రాంతంలో ఉంది. ఇక్కడ ముత్తవన్ అనే ఆదివాసీ తెగలు నివశిస్తారు. ఈ ప్రాంతంలోని 8 కుగ్రామాల్లోనే దాదాపు ఆ తెగంతా ఉంది. తమిళ మూలాలున్న వీరు మలయాళాన్ని కొంచెం ప్రత్యేకంగా పలుకుతారు. అనేక తమిళ పదాలుంటాయి. ఈ రెండు భాషల్ని కలిపి ఒకప్పుడు ముతుకు అనేవారు. అందులోంచి వచ్చిందే ముత్తువన్ అనే మాట. కేరళలోని ఇడుక్కి, ఎర్నాకులం, త్రిస్సూర్ జిల్లాల్లోని మరాయూర్, వట్టవాడ, సూర్యనెల్లి, బైసన్ వేలీ, మంకులమ్, ఆదిమలి, కుట్టన్‌పుజా, అడిచితోట్టితో పాటు తమిళనాడులోని కోయంబత్తూర్, తిర్పూర్ జిల్లాలోని కాదంబరా, శంకరన్ కుడి వంటి చోట్లా ముత్తువన్‌లున్నారు కానీ వారి జనాభా అత్యల్పం. కొన్ని వేలల్లోనే ఉంటారు. వారిలో 2500 మంది ఇడమలక్కుడి పంచాయతీలోనే ఉంటారు. వీరి జనాభా నానాటికి తగ్గిపోతోంది. కొన్ని దశాబ్దాల్లో కనుమరుగయ్యే ప్రమాదం కూడా ఉందని నివేదికలు. కేరళా రాష్ట్రంలో అత్యంత తక్కువ ఓట్లున్న (1500) పంచాయితీ కూడా ఇదే. సంతాన సామర్థ్యం తగ్గిపోవడానికి కారణం వీరి అనాది ఆచారాలే. రుతుచక్రం సమయంలోను... బిడ్డకు జన్మనిచ్చాక 40 రోజుల పాటు మహిళల్ని వాల్‌పురాయ్‌లనే ప్రత్యేక గడ్డిళ్లల్లో ఒంటరిగా ఉంచుతారు. అటవీ ప్రాంతమైన ఇక్కడ ఏనుగుల దాడి ఎక్కువ. వీటి భయంతో పాటు ఎక్కువ మంది మహిళలు పిల్లలు కలగకుండా, రుతుచక్రం రాకుండా పసర్లు వాడుతుంటారు. ఇదే కాదు ఈ తెగ ప్రమాదంలో పడటానికి మరో కారణం వెనుకబాటుతనం. వీరి ఊరిలో విద్యుత్ సౌకర్యం కలిగి ఉండటమే పెద్ద భోగం. అణగారిన వర్గానికి చెందిన ఈ ఆదివాసీ తెగల్లో చాలా వరకూ నిరక్షరాస్యులే. ఇక్కడ నుంచి పాఠశాలకు వెళ్ళాలంటే పదీపదిహేను కిలో మీటర్లు కాలినడకన ప్రయాణం చేయాలి. అక్కడో పాఠశాల ఉంది. దానికి ఒకప్పుడు ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒక ప్యూను, ఒక వంట మనిషి ఉండేవారు. అప్పట్లో 70-80 మంది విద్యార్థులు చదివేవారు. 2014కు ఆ సంఖ్య ఏడుగురికి పడిపోయింది.

ఇలాంటి ప్రాంతంలో 73 యేళ్ళ పి.వి.చిన్నతంబి ఓ చిరు ప్రయత్నం చేస్తున్నాడు. నిరక్షర్యాతనూ, వెనకబడినతనాన్నీ సవాలు చేసేందుకు తన టీ కొట్టునే ఓ గ్రంథాలయంగా మార్చేశాడు. చిన్నతంబి కట్టుకున్న మట్టిగోడల ఇల్లును చూడగానే అదేదో చిన్న టీ కొట్టులా కనిపిస్తుంది. కానీ అక్కడ చేత్తో రాసిన 'అక్షరా ఆర్ట్స్ స్పోర్ట్స్ లైబ్రరీ ఇరుప్పుకళ్ళకుడి ఇడమలకుడి' బోర్డు చూసిన తర్వాత, ఇక్కడేదో కొత్తదనం ఉందని అనిపించక మానదు. ఆ కొట్టులో కళ్ళకు కనిపించడానికి టీ, బూందీ, బిస్కెట్‌లు, వంటి పదార్థాలూ ఉంటాయి. వాటిని తింటుండగా ఓ బుడతడు ఓ పుస్తకాన్ని ఓ పట్టు పడుతున్న దృశ్యం కనిపిస్తుంది. సాధారణంగా టీ కొట్ల దగ్గర వార్తా పత్రికలు చూస్తుంటాం. ఇదేంటి అనుకునేలోపు మరో పెద్దాయన వచ్చి ఏదో పుస్తకాన్ని చిన్నతంబిని అడగటం కనిపిస్తుంది. ఇంట్లో నుంచి బస్తాల్లో పుస్తకాలు తీసుకొచ్చి కొట్టులో పెడతాడు. వాటిలో నుంచి పెద్దాయన అడిగిన పుస్తకాన్ని తీసి ఇస్తాడు. ప్రతీ పుస్తకం సాహిత్య ప్రముఖులు రాసినవే. ప్రఖ్యాత మలయాళ సాహిత్యం, థ్రిల్లర్ నవలలూ, రాజకీయ పుస్తకాలు, ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ రాసిన పుస్తకాలకు నెలవులా ఉంటుంది అతడి బుక్ కలెక్షన్. ఈ పుస్తకాలను ఊళ్ళో వాళ్ళందరికీ ఇస్తాడు. వాటిని చదివి తిరిగి ఇచ్చేయాలి మరి..! అక్కడున్న నోటు పుస్తకంలో పుస్తకాలు ఎవరు తీసుకున్నారు, ఎవరు తిరిగి ఇచ్చారు అనే వివరాలు ఎప్పటికప్పుడు రాస్తుంటాడు. అంటే ఓ రకంగా గ్రంథాలయం మాదిరిగానే వ్యవహారం నడుస్తుంది. ఆ గ్రంథాలయంలోని పుస్తకాలు చదవాలంటే ఒకసారి రూ.25 జమచేయాలి. తర్వాత నుండి రూ.2 వార్షిక చందా చెల్లించాలి అంతే, ఇంక ఎలాంటి చార్జీలూ ఉండవు. అక్కడే కూర్చుని చదువుకునే వారికి చిన్నతంబి పుస్తకాలతో పాటు ఉచితంగా పంచదార లేని బ్లాక్ టీ కూడా ఇస్తాడు. అయితే ఇక్కడ మరో నోటు పుస్తకం ప్రత్యేకంగా కనిపిస్తుంది. మహాత్మా గాంధీ హత్య ఘటనతో ప్రారంభమయ్యే శీర్షికలేని ఈ పుస్తకం, చిన్నతంబి రాసుకుంటున్న జీవిత చరిత్ర. అసంపూర్ణంగా ఉన్న ఈ పుస్తకంలో చిన్నతంబికి సామాజిక, రాజకీయ జ్ఞానం కలిగినప్పటి అంశాలతో పాటు ఇడమలకుడికి రావడానికి స్ఫూర్తినిచ్చిన వివరాలు కూడా ఉన్నాయి. వేరే ఆదివాసి తెగకు చెందినవాడైనా ముత్తవన్ తెగ కోసం పనిచేసిన వ్యక్తి మురళీ 'మాష్' (మాస్టారు) చిన్నతంబికి ప్రేరణ.

**- ప్రాణి**

# ఆలూ చీజ్ ఇన్ లాసూని మసాలా

**కావాల్సిన పదార్థాలు**
బంగాళాదుంపలు-2
క్రీమ్-2 టేబుల్‌స్పూన్లు
మొజారెల్లా చీజ్-3 టేబుల్‌స్పూన్లు
ఎండుమిర్చి-4
వెల్లుల్లిరెబ్బలు-4

**మసాలాకోసం**
వెల్లుల్లిరెబ్బలు-4
టొమాటోలు-6
పలావు ఆకు-1
గరంమసాలా-టీస్పూను
ఉప్పు- తగినంత
కారం-2 టీస్పూన్లు
గరంమసాలా- టీస్పూను
కస్తూరి మెంతి- టీస్పూను
నూనె-2 టేబుల్‌స్పూన్లు



**తయారీ విధానం**

ముందుగా బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి సగానికి కోయాలి. తర్వాత వాటి మధ్యలో స్పూన్‌తో కప్పులాగా రంధ్రం చేయాలి. తీసేసిన బంగాళాదుంప మిశ్రమాన్ని విడిగా ఓ గిన్నెలో వేసి అందులో క్రీమ్, ఉప్పు, ఎండుమిర్చి ముక్కలు, చిన్నముక్కలుగా కోసిన వెల్లుల్లి రెబ్బలు వేసి కలపాలి. ఆ మిశ్రమాన్ని కప్పుల్లా చేసిన బంగాళాదుంపల్లో నింపాలి. తర్వాత వాటిపై చీజ్‌తురుము చల్లి అది కరిగేవరకూ కుక్కర్‌లో పెట్టి విజిల్ పెట్టకుండా ఉడికించాలి.

**మసాలా కూరకోసం**

టొమాటోలను ఉడికించి పై పొరను తీసేసి చల్లారాక మిక్సీలో వేసి పేస్ట్ చేయాలి. బాణలిలో నూనె వేడిచేసి సన్నగా తరిగిన వెల్లుల్లి రెబ్బలు, గరం మసాలా, పలావు ఆకులు వేసి వేయించాలి. అందులోనే టొమాటో ముద్ద, కారం వేసి నూనె బయటకు వచ్చేవరకూ ఉడికించాలి. ఇప్పుడు గ్రేవీ కోసం కొద్దిగా నీళ్లు పోసి కలిపాక, స్టఫ్ చేసి బేక్ చేసిన బంగాళాదుంపలను గ్రేవీలో నెమ్మదిగా పెట్టి, వాటిమీద కసూరిమెంతి, గరంమసాలా చల్లి ఓ నిమిషం ఉడికించి తీయాలి. ఇది రోటీల్లోకి అన్నంలోకి కూడా బాగుంటుంది.

# వెజిటబుల్ మసాలా

**కావాల్సిన పదార్థాలు**
కీరా దోసకాయలు-2
క్యారెట్-1
శెనగపిండి-100గ్రాములు
ఎండుకొబ్బరితురుము-2 టేబుల్‌స్పూన్లు
గసగసాలు-2 టేబుల్‌స్పూన్లు
ఉల్లిపాయలు-2
టొమాటోలు-3
పచ్చిమిర్చి-2
కారం-2 టీస్పూన్లు
నూనె-2 టేబుల్‌స్పూన్లు
అల్లం వెల్లుల్లిముద్ద- టేబుల్‌స్పూను
గరంమసాలా-టీస్పూను
కొత్తిమీర-కట్ట
ఉప్పు-తగినంత

**తయారీ విధానం**

కీరా దోసను తొక్క తీసి రెండు ముక్కలుగా చేయాలి. లోపలి గింజలు తీసి కాస్త వెడల్పాటి ముక్కలుగా కోయాలి. విడిగా ఓ గిన్నెలో క్యారెట్ తురుము, సెనగపిండి, ఉప్పు, కారం వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కీరాదోసముక్కలకు పట్టించి ఆవిరిమీద ఉడికించాలి. తర్వాత గసగసాలు, ఎండుకొబ్బరి కలిపి మిక్సీలో పేస్ట్ చేసి పెట్టుకోవాలి. విడిగా ఓ బాణలిలో నూనె వేసి గరంమసాలా, ఉల్లిముక్కలు, అల్లంవెల్లుల్లిముద్ద, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అందులోనే ఎండుకొబ్బరి, గసాలముద్ద కూడా వేసి వేయించాలి. తర్వాత టొమాటో ముక్కలు కూడా వేసి కొద్దిగా నీళ్లు పోసి ఉడికించాలి. అవన్నీ బాగా ఉడికిన తర్వాత అందులో కీరాదోస ముక్కల్ని వేసి కొద్దిసేపు ఉడికిన తర్వాత కొత్తిమీర చల్లి దించితే వెజిటబుల్ మారో మసాలా రెడీ.

# ప్యాజ్ కీ ఫూల్ మసాలా

**కావాల్సిన పదార్థాలు**
ఉల్లిపాయలు-4 (మీడియం సైజువి)
మైదాపిండి-200 గ్రాములు
మంచినీళ్లు-సరిపడా
ఉప్పు- తగినంత
కారం- 2 టీస్పూన్లు
కొత్తిమీర-2 కట్టలు
నూనె-వేయించడానికి సరిపడా
మసాలా కూరకోసం పెరుగు-2 కప్పులు
ఎండుకొబ్బరి తురుము-4 టేబుల్‌స్పూన్లు
గసగసాలు-4 టేబుల్‌స్పూన్లు
పచ్చిమిర్చి-4
ఎర్ర కారం-2 టీస్పూన్లు
గరంమసాలా-2 టీస్పూన్లు
అల్లంవెల్లుల్లి పేస్ట్-2 టేబుల్‌స్పూన్లు
కొత్తిమీర-2 కట్టలు
ఉప్పు-రుచికి సరిపడా
నూనె-6 టేబుల్‌స్పూన్లు

**తయారీ విధానం**

ఉల్లిపాయల పొట్టు తీసి పైనా కిందా ముచ్చికా తోక కోసి తిరగేయాలి. తర్వాత పైనుంచి కిందిభాగం వరకూ పూర్తిగా తెగిపోకుండా ఎనిమిదిసార్లు పద్మం ఆకారంలో గాట్లు పెట్టి నట్లుగా పువ్వు మాదిరిగా కోయాలి. తర్వాత విడిగా ఓ గిన్నెలో మైదా వేసి అందులో ఉప్పు, తగినన్ని నీళ్లు పోసి పలుచగా కలపాలి. అందులో ఉల్లిపువ్వుల్ని వేసి పిండి మిశ్రమం ఉల్లిపొరల్లోకి వెళ్లేలా పట్టించాలి. తర్వాత వేడి నూనెలో వేయించి తీసి పెట్టుకోవాలి. తర్వాత వేరే బాణలిలో గసగసాలు, ఎండుకొబ్బరి వేయించి తీసి చల్లారాక మిక్సీలో పేస్ట్ చేసి పెట్టుకోవాలి. బాణలిలో నూనె వేడి చేసి గరంమసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేవరకూ వేయించాలి. తర్వాత గసాలు, కొబ్బరి ముద్ద వేసి వేయించాలి. అందులోనే కారం, పచ్చిమిర్చి, పెరుగు వేసి కలిపి ఉడికించాలి. గ్రేవీ బాగా ఉడికి పొడిగా అవుతుంటే మళ్లీ కొంచెం నీళ్లు పోసి కలపాలి. అందులోనే వేయించిన ఉల్లిపువ్వులు వేసి ఓ నిమిషం ఉడికించి దించి కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడి రోటీలోనైనా, అన్నంలోనైనా వడ్డిస్తే సరి.

## ఏమిటది?

సముద్రంలో
పుట్టి సముద్రంలో
పెరిగి ఊళ్లోకి
రాగానే
అరిచేదేమిటది?

జ: శంఖం

## లిటిల్ స్టార్




హాయ్
ఫ్రెండ్స్ నేనొక
స్టార్‌ని! ఇది నా
చిన్ననాటి ఫోటో
ఇంతకీ నేనెవరో
చెప్పండి?

జ : శర్వానంద్

## ఏ నీడ ఎవరిది

పిల్లలూ! ఇక్కడ కొన్ని వస్తువులు వాటి ముందు కొన్ని నీడలు ఉన్నాయి. ఏ వస్తువు నీడ ఎక్కడుందో గుర్తించి వాటిని జతచేయండి.



## చేతులతో బొమ్మ






## కనిపెట్టండి

అగ్గిపుల్లలతో చేసిన కొన్ని ఆకారాలని ఇక్కడుంచాం. ఇందులో రెండు అగ్గిపుల్లల్ని కదిపితే రెండు పెద్ద 'వి' ఆకారాలు ఏర్పడతాయి. అదెలాగో మీరే ప్రయత్నించండి.

జవాబు

## రంగులు అద్దండి



## బొమ్మలు పూరించండి

పిల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా సాలీడు బొమ్మని సగం గీసి ఉంచాడు. మీరు మిగిలిన భాగాన్ని జాగ్రత్తగా పూర్తిచేయండే!



## పదాలు గుర్తించండి

ఇక్కడ కొన్ని వస్తువులు వాటి పేర్లను ఇచ్చాం. అయితే వాటి ఇంగ్లీష్ పేర్లలో ఒకటి రెండు అక్షరాలు మిస్సయ్యాయి. బొమ్మల పక్కనున్న పట్టికలోని అక్షరాల ఆధారంగా ఆ వస్తువుల పేర్లను గుర్తించి అక్కడ రాసేయండి.




# ఏరోప్లేన్ పిగ్గీ బ్యాంక్



పిల్లలూ! మీరెప్పుడైనా ఫ్లేన్ ఎక్కారా?.... మీ చిట్టి చెల్లెళ్లు, తమ్ముళ్లతో కలిసి ఫ్లేన్ బొమ్మతో ఆటలాడే వుంటారు....... ఈ సారి ఫ్లేన్ బొమ్మని కొనకుండా మన ఇంట్లో దొరికే వస్తువులతో ఎలా తయారు చేయాలో మేం నేర్పిస్తాం జాగ్రత్తగా మీరూ ప్రయత్నించండి.

**కావాల్సిన వస్తువులు**

పాత వాటర్ బాటిల్(1లీ.బాటిల్)-1, కన్‌స్ట్రక్షన్ పేపర్(తెలుపు రంగు-1, లేత నీలిరంగు-1, ముదురు నీలి రంగు-1), టేప్, కత్తెర, స్కెచ్‌పెన్, గమ్.

**తయారుచేసే విధానం**

ముందుగా వాటర్ బాటిల్‌ని తీసుకుని దాని మధ్య భాగంలో నిలువుగా అర అంగుళం మేర కత్తెరతో కట్ చేయాలి. తెలుపు, (ముదురు, లేత) నీలి రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌లని తీసుకుని బొమ్మలో చూపిన విధంగా ఒక్కో పేపర్‌పై పెన్‌తో రెండు ఎల్ ఆకారాలని, బాటిల్ మూత సాయంతో కొన్ని వృత్తాలని గీసి కత్తెరతో జాగ్రత్తగా కత్తిరించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత లేత నీలి రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌ని తీసుకుని రెండు చతురస్రాలని, ముదురు నీలిరంగు పేపర్‌పై వి ఆకారాన్ని గీసి బొమ్మలో చూపిన విధంగా కత్తెరతో కట్‌చేయాలి. ఇప్పుడు ఎల్ ఆకారంలో కత్తిరించిన తెలుపు రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌లని తీసుకుని బొమ్మలో చూపిన విధంగా చివర్లు పైకివచ్చేలా వాటర్ బాటిల్ మధ్య నుండి చుట్టి గమ్‌తో అతికించాలి. పూర్తిగా ఆరిన తర్వాత ముందుగా బాటిల్‌కి చేసిన రంధ్రం కనిపించేలా పేపర్‌ని కట్‌చేయాలి. చతురస్రాకారంలో కట్‌చేసిన లేత నీలి రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌లని తీసుకుని విడివిడిగా చుట్టి గమ్/టేప్‌తో బాటిల్‌కి రెండువైపులా అతికించుకోవాలి. పూర్తిగా ఆరిన తర్వాత బాటిల్‌కి ఇరువైపులా 'వీ' ఆకారంలో కట్‌చేసి పెట్టుకున్న కన్‌స్ట్రక్షన్ పేపర్‌లని అతికించాలి. ఫ్లేన్ ముందు భాగంలో రెక్కల కోసం లేత నీలి రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌ని తీసుకుని దానిపై బాటిల్ మూతని వుంచి బొమ్మలో చూపిన విధంగా పెన్‌తో మార్క్ చేసి కత్తెరతో కట్ చేయాలి. బాటిల్ మూత పెట్టి దానికి కట్‌చేసిపెట్టుకున్న రెక్కల భాగాన్ని అమర్చాలి. బాటిల్ చివర ఉన్న తెలుపు రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌పై ఎల్ ఆకారంలో కట్‌చేసి పెట్టుకున్న లేత నీలి రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్లని అతికిస్తే మీకిష్టమైన ఎరోఫ్లేన్ పూర్తయినట్టే. బాటిల్ మధ్య భాగంలో చేసిన రంధ్రం ద్వారా మీరు ఈ ఫ్లేన్‌ని కిడ్డీ బ్యాంక్‌గా కూడా ఉపయోగించుకోవచ్చు. ✦

# పదవికాసం - 48

కూర్పు: రావెళ్ల

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✿ | 3 | | 4 | | 5 |
| | ✿ | | ✿ | | ✿ | | ✿ | |
| 6 | | ✿ | 7 | | 8 | ✿ | 9 | |
| | ✿ | 10 | | ✿ | 11 | 12 | ✿ | ✿ |
| 13 | | | ✿ | 14 | ✿ | 15 | | 16 |
| ✿ | ✿ | 17 | 18 | ✿ | 19 | | ✿ | |
| 20 | | ✿ | 21 | 22 | | ✿ | 23 | |
| | ✿ | 24 | ✿ | | ✿ | 25 | ✿ | |
| 26 | | | | | ✿ | 27 | | |

## ఆధారాలు

### అడ్డం

1. పాటకు ప్రాణం (3)
3. చెమట చుక్క (5)
6. రూపం, రెల్లు పదాల్లోని చివరి అక్షరాలు (2)
7. మెట్టకాదు (3)
9. శబ్దం (2)
11. వీధి (2)
13. పగవాడు (3)
14. జూకాల్లోని జంతు ప్రదర్శనశాల (1)
15. దీన్ని పెట్టి చేస్తే ఏ పనైనా తర్వగా అవుతుంది(3)
17. పాపం చేసినవాడు (2)
19. అల్పమైన (2)
20. రత్నం (2)
21. పాడి,నవమి, జాబిలిలోని చివరి అక్షరాలు(3)
23. కైకేయి పొట్టిగా (2)
26. కాశీలో శివుడు (5)
27. దంచడం (3)

### నిలువు

1. పరులకు ఉపకారం చేసేవాడు (5)
2. ధనస్సు (2)
3. స్వతంత్రంగా (3)
4. అద్దం (2)
5. అడ్డం కాదు కానీ కింది నుంచి (3)
7. మానిక మరో రూపం (2)
8. తిరగబడ్డ పలుకు (2)
10. ఆవుపాలలో చివర లోపం (3)
12. బుడబుక్కలవాళ్ళు వాయించే పరికరం (3)
16. చంద్రుడు (5)
18. కత్తి చివరి కొయ్య (2)
19. శాంటియాగో ఏ దేశరాజధాని(2)
20. విన్నపం (3)
22. స్నేహితుడు (3)
24. చివరలేని బోనాలు (2)
25 దు:ఖం (2)

# సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 6 | | | 7 | 3 | 8 | | |
| | 3 | 7 | 4 | | 8 | | 1 | |
| | | 4 | | | | 7 | | |
| | 1 | | | 4 | | | 6 | |
| 2 | | 3 | | 6 | 9 | | | 5 |
| | | | | | | | | |
| 1 | | | 5 | | | | 2 | |
| | 5 | | 9 | 2 | 6 | 4 | | |
| | 4 | | | 3 | | | | |

## గతవారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 6 | 1 | 2 | 7 | 3 | 8 | 9 | 4 |
| 9 | 3 | 7 | 4 | 5 | 8 | 6 | 1 | 2 |
| 8 | 2 | 4 | 6 | 9 | 1 | 7 | 5 | 3 |
| 7 | 1 | 5 | 3 | 4 | 2 | 9 | 6 | 8 |
| 2 | 8 | 3 | 7 | 6 | 9 | 1 | 4 | 5 |
| 4 | 9 | 6 | 8 | 1 | 5 | 2 | 3 | 7 |
| 1 | 7 | 9 | 5 | 8 | 4 | 3 | 2 | 6 |
| 3 | 5 | 8 | 9 | 2 | 6 | 4 | 7 | 1 |
| 6 | 4 | 2 | 1 | 3 | 7 | 5 | 8 | 9 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 తా | టి | 2 కా | య | ✿ | 3 అ | 4 భి | మా | 5 నం |
| రు | ✿ | రం | ✿ | 6 వి | ✿ | క్ష | ✿ | దీ |
| 7 మా | త | ✿ | 8 స | శే | షం | ✿ | 9 క్ష | శు |
| రు | ✿ | 10 దు | ✿ | షం | ✿ | 11 చే | ✿ | డు |
| ✿ | 12 బా | బా | యి | ✿ | 13 వి | ప | త్తు | ✿ |
| 14 పో | ✿ | యి | ✿ | 15 అం | ✿ | లు | ✿ | 16 ఆ |
| 17 టి | కా | ✿ | 18 వం | గ | డం | ✿ | 19 రం | భ |
| చే | ✿ | 20 సి | ✿ | డి | ✿ | 21 క్షీ | ✿ | ర |
| 22 యు | వ | రా | జు | ✿ | 23 కు | రా | ర్ప | ణం |

# అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

దేశీయ ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఎదిగిన జైన్ ఇరిగేషన్ సంస్థ యొక్క మూలాలు కాడి ఎద్దుల నుండి ప్రారంభమయినవి! ఈ నిజాన్ని విశ్లేషిస్తే లభించు నిజాలు

నేటికీ మన రైతన్నకు కాడి పశువులే అత్యంత శక్తివంతమైన వ్యవసాయ సాధనాలు.

వీటి ఉపయోగానికి ఖర్చు తక్కువ. ఎంతో లాభసాటి, ఉపయోగానికి ఎంతో అనువైనవి, నమ్మకమైనవి. మరియు విశ్వాసపాత్రమైనవి.

ఆధునిక నీటిపారుదల విధానము ఈ ఉపయోగములన్నిటినీ సంకలనము చేసుకొని మరింత మెరుగైన- పటిష్టమైన విధానముగా రూపుదిద్దుకొంది.

జైన్ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ పై ప్రమాణములను పరిశీలించుటయేగాక, వాటిని పరిగణలో తీసుకుని కార్యాచరణలో పెట్టింది. జైన్ వ్యవస్థలోని వారంతా తరతరాలుగా వ్యవసాయదారులు.

రైతుల సాధక బాధకాలు- సమస్యలు, వారికి అనుభవమే.

అందుకే వ్యవసాయ సంబంధిత సంక్లిష్ట సమస్యలకు పరిష్కార మార్గములు ఇవ్వటంలో వారికి వారే సాటి. అన్ని రకముల వ్యవసాయ సమస్యలకు - పరిష్కారం చూపగలిగే ఏకైక సంస్థ- జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్.

జైన్
జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్

1-1-782/బి/5, పార్క్ ఎదురుగా,కెనరా బ్యాంక్ దగ్గర, గాంధీనగర్, హైదరాబాద్-080
ఆంధ్ర ఫోన్ నెంబర్లు : 9440797807, 9440797850, 9440797840
తెలంగాణ ఫోన్ నెంబర్లు : 9440797846, 9440797816, 9440797825
టోల్ ఫ్రీ : 18005997899, ఈ మెయిల్ : jainhyderabad@jains.com



# పెయింటింగ్ అల్లేస్తోంది..!



**సూ**ది దారంతో పెయింటింగ్‌లను కుట్టేయొచ్చా..! ఎంబ్రాయిడరీ గురించి తెలుసు కానీ అచ్చు తైల వర్ణ చిత్రాలు వస్త్రం మీద ఒలికినట్టుగా ఉండే ఈ అల్లికల్ని చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా రిబ్బన్ స్టిచ్ ఎంబ్రాయిడరీని కాక శాటిన్ స్టిచ్ ఎంబ్రాయిడరీతో ఈ అద్భుతాన్ని చేసింది జార్జియాకు చెందిన మెకో గెలాష్‌విలీ. సిబిలీలో నివసిస్తున్న 23 ఏళ్ల ఈ యువతి ఒక్కో స్టిచ్ పెయింటింగ్‌ను రెండు వారాలకు పైగా ఓపిగ్గా ఒక్కో దారం అల్లి సన్నివేశాల్ని కళ్ల ముందు ఉంచుతుంది. ప్రముఖ చిత్రకారుల మేటి పెయింటింగ్‌లే అనుకునేంత సన్నగా అల్లడం మరో విశేషం. కావాలంటే వాన్ గాగ్ 'స్టారీ నైట్' చూడండి.

# Check List

| | | | |
|---|---|---|---|
| Book Number | KNSR02B154 | Date | 03/09/22 |
| Front Cover | Yes | Back Cover | Yes |
| Blank Pages | No | | |
| Missing Pages | No | | |
| Prepared By | Mouni | Cutting By | Mouni |
| Scanned By | Pradhyu | Pages | 29 |